



# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

గురువారం, జూలై 17, 2025

సంపుటి : 10 | సంచిక :14 | రంగారెడ్డి | ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ | పేజీలు 8 | వెల 4/-


# జలవివాదాలపై కమిటీ

- రెండు రాష్ట్రాల నిపుణులు, అధికారులతో ఏర్పాటు.. 21లోగా నియామకం
- రిజర్వాయర్ల ఔట్‌ఫ్లోల వద్ద టెలిమెట్రీలకు సుముఖం
- కృష్ణా నదీ యాజమాన్య బోర్డు ఏపీకి తరలింపు
- గోదావరి బోర్డు హైదరాబాద్‌లో కొనసాగింపు
- శ్రీశైలం ప్రాజెక్టు మరమ్మతులకు ఏపీ అంగీకారం
- రెండు తెలుగు రాష్ట్రాల సీఎంల భేటీలో నిర్ణయాలు



న్యూఢిల్లీ/హైదరాబాద్: తెలుగు రాష్ట్రాల్లోని కృష్ణా, గోదావరి నదులకు సంబంధించి జలవివాదాల పరిష్కారానికి ముందడుగు పడింది. రెండు రాష్ట్రాల్లోని ప్రాజెక్టుల సమస్యల సమగ్ర పరిష్కారానికిగాను కమిటీని నియమించాలని నిర్ణయించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి అధికారులు, సాంకేతిక నిపుణులతో ఈ కమిటీని ఈ నెల 21లోగా నియమించనున్నారు. ఈ మేరకు బుధవారం న్యూఢిల్లీలోని శ్రమశక్తి భవన్‌లో కేంద్ర జలశక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్ ఆధ్వర్యంలో జరిగిన రెండు రాష్ట్రాల ముఖ్యమంత్రుల సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు. పోలవరం- బనకచర్ల అనుసంధాన ప్రాజెక్టు, కృష్ణా, గోదావరి జలాలకు సంబంధించి 13 అంశాలు ఎజెండాగా నిర్వహించిన ఈ సమావేశానికి తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రులు రేవంత్‌రెడ్డి, చంద్రబాబునాయుడు.. నీటి పారుదల శాఖ మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, నిమ్మల రామానాయుడు,

(మిగతా 2వ పేజీలో)



## 'బనకచర్ల'ను ఏపీ ప్రస్తావించలేదు..

# మేం ఆపమనలేదు

- ఢిల్లీలో జలశక్తి మంత్రి వద్ద భేటీ అనంతరం సీఎం రేవంత్
- తెలుగు రాష్ట్రాల సీఎంల భేటీ ఏర్పాటు చేసేలా చేయడం, జల వివాదాల పరిష్కారానికి కమిటీ వేసేలా చేయడం తెలంగాణ సాధించిన విజయం
- టెలీమెట్రీ ఏర్పాటు, శ్రీశైలం మరమ్మతులకు ఏపీని ఒప్పించడం కూడా రాష్ట్రం సాధించిన విజయమే
- పార్లమెంటులో చేసిన చట్టాలకే నిబద్ధత లేదు
- కేంద్రం ఏర్పాటు చేసే కమిటీపై నమ్మకంతో ముందుకు వెళ్తాం
- ఇది కేవలం అనధికార భేటీ మాత్రమే అన్న ముఖ్యమంత్రి

న్యూఢిల్లీ: కేంద్ర జలశక్తి శాఖ మంత్రి ఆధ్వర్యంలో జరిగిన రెండు తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రుల సమావేశంలో బనకచర్ల అంశమే ప్రస్తావనకు రాలేదని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. 'బనకచర్ల ప్రాజెక్టును కడతామని ఏపీ వాళ్లు ప్రస్తావిస్తే కదా.. మేము ఆపమంటూ అభ్యంతరం తెలిపేది..' అని సీఎం అన్నారు. అయినా బనకచర్లపై ఇప్పటికే తెలంగాణ అభ్యంతరాలు తెలియజేసిందని, ఆ ప్రాజెక్టుపై పలు కేంద్ర ప్రభుత్వ సంస్థలు కూడా అభ్యంతరాలు తెలిపాయని చెప్పారు. ఇది కేవలం అనధికార (ఇన్‌ఫార్మల్) భేటీ మాత్రమే అన్న రేవంత్‌రెడ్డి.. ఇద్దరు సీఎంలతో ఈ భేటీని నిర్వహించేలా చేయడం, ఇరు రాష్ట్రాలకు సంబంధించిన జల వివాదాల పరిష్కారానికి కమిటీ వేసేలా చేయడం.. తెలంగాణ సాధించిన

(మిగతా 2వ పేజీలో)

## ENC మురళీధర్‌రావు.. చంచల్‌గూడ జైలుకు తరలింపు



హైదరాబాద్: అక్రమ ఆస్తుల కేసులో ఇరిగేషన్ శాఖ మాజీ ఇంజినీర్ ఇన్ చీఫ్ మురళీధర్‌రావును ఏసీబీ అధికారులు మంగళవారం రాత్రి అరెస్ట్ చేశారు. అనంతరం, ఏసీబీ అధికారులు.. మురళీధర్ రావును న్యాయమూర్తి నివాసంలో హాజరుపరిచారు. ఈ క్రమంలో మురళీధర్ రావుకు న్యాయమూర్తి .. 14 రోజుల రిమాండ్ విధించారు. దీంతో, ఆయనను పోలీసులు చంచల్‌గూడ జైలుకు తరలించారు. ఇదిలా ఉండగా.. నీటిపారుదలశాఖ మాజీ ఈఎన్‌సీ మురళీధర్‌రావును మంగళవారం ఉదయం ఏసీబీ అధికారులు అదుపులోకి తీసుకున్న విషయం తెలిసిందే. మురళీధర్‌రావుతో పాటు ఆయన బంధువుల ఇళ్లలో అధికారులు సోదాలు నిర్వహించారు. మొత్తం 11 చోట్ల తనిఖీలు జరిగాయి. వివిధ పత్రాలను ఏసీబీ అధికారులు పరిశీలించి భారీగా ఆస్తులను గుర్తించారు. హైదరాబాద్ శివారులో 11 ఎకరాల భూమి, నాలుగు ఇళ్ల స్థలాలు, మోకిలలో 6,500గజాల స్థలం గుర్తించారు. కొండాపూర్‌లో విల్లా.. బంజారాహిల్స్, యూసఫ్‌గూడ, బేగంపేట, కోకాపేట ప్రాంతాల్లో అపార్ట్‌మెంట్ ప్లాట్లు ఉన్నట్లు తేలింది. కరీంనగర్, హైదరాబాద్‌లో బిజినెస్, జహీరాబాద్‌లో సోలార్ పవర్ ప్రాజెక్ట్, వరంగల్‌లో నిర్మాణంలో ఉన్న అపార్ట్‌మెంట్‌లను గుర్తించారు. మురళీధర్‌రావు ఉమ్మడి రాష్ట్రంలోనే పదవీ విరమణ పొందారు. తర్వాత ఆయన పదవీ కాలాన్ని 13 ఏళ్ల పాటు పొడిగించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత కూడా కొన్నాళ్లు పదవిలో ఉన్నారు. మేడిగడ్డపై విజిలెన్స్ నివేదిక తర్వాత మురళీధర్‌రావును ప్రభుత్వం తొలగించింది.

## తెలంగాణకు అలర్ట్.. 2 రోజుల పాటు భారీ వర్షాలు



హైదరాబాద్: తెలంగాణకు వాతావరణ శాఖ చల్లని కబురు చెప్పింది. రెండు రోజులపాటు భారీ వర్షాలు ఉంటాయని తెలిపింది. వర్షాలు లేక రైతాంగం ఇప్పటికే తీవ్ర అవస్థలు పడుతున్న సంగతి తెలిసిందే. మరోవైపు ఎండలు, ఉక్కపోతతో సామాన్య ప్రజానీకం సైతం ఇబ్బందులు పడుతున్నారు. ఈ తరుణంలో.. రేపు(గురువారం) నల్గొండ, సూర్యాపేట, నాగర్‌కర్నూల్, వనపర్తి జిల్లాల్లో భారీ వర్షాలు ఉంటాయని తెలిపింది. అలాగే.. ఎల్లుండి మహబూబాబాద్, వరంగల్, హనుమకొండ, జనగామ, సిద్దిపేట జిల్లాల్లో భారీ వర్ష పడే అవకాశాలు ఉన్నాయని పేర్కొంది. మిగతా జిల్లాల్లో ఓ మోస్తరు వర్షాలు ఉండే అవకాశం ఉంటుందని అంచనా వేస్తోంది. ఈ క్రమంలో ఆ జిల్లాలకు ఎల్లో హెచ్చరికలు జారీ చేసింది. ముఖ్యంగా ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు పలు జిల్లాల్లో పడొచ్చని హెచ్చరించింది. రాజధాని హైదరాబాద్ నగరంలో ఈరోజు సాయంత్రం లేదంటే రాత్రి తేలికపాటి వర్షం పడొచ్చని అంచనా వేస్తోంది. ఇదిలా ఉంటే.. రాష్ట్రంలోని 340 మండలాల్లో ఇప్పటికే లోటు వర్షపాతం నమోదైంది.



## వచ్చే నెలలో మోదీ చైనా పర్యటన!

**గల్వాన్ లోయ ఘర్షణ తర్వాత తొలిసారిగా చైనాకు..**

**షాంఘై సహకార సంస్థ సదస్సుకు హాజరు కానున్న ప్రధాని**

న్యూఢిల్లీ: ప్రధాని మోదీ వచ్చే నెలలో చైనాలో పర్యటించబోతున్నారు. ఆగస్టు 31, సెప్టెంబర్ 1వ తేదీల్లో చైనాలోని తియాంజిన్ నగరంలో జరిగే షాంఘై సహకార సంస్థ(ఎస్సీఓ) సదస్సులో ప్రధాని మోదీ పాల్గొంటారని సమాచారం. 2020 జూన్‌లో జరిగిన భారత్, చైనా

## వాయనాడ్ కాఫీకి విశిష్ట గుర్తింపు

**కేంద్ర ప్రభుత్వ ఓడీఓపీ కార్యక్రమంలో వ్యవసాయ విభాగంలో గుర్తింపు**

**హర్షం వ్యక్తం చేసిన ప్రియాంక గాంధీ**

**వాయనాడ్ లోక్ సభ స్థానానికి ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రియాంక**



వాయనాడ్ ఎంపీ, కాంగ్రెస్ అగ్రనేత ప్రియాంకా గాంధీ, కేరళలోని వాయనాడ్ జిల్లాకు చెందిన జిఐ-ట్యాగ్ రోబస్టా కాఫీకి కేంద్ర ప్రభుత్వ 'ఒక జిల్లా - ఒక ఉత్పత్తి' (వన్ డిస్ట్రిక్ట్ వన్ ప్రొడక్ట్-ఓడీఓపీ) కార్యక్రమంలో వ్యవసాయ విభాగంలో గుర్తింపు లభించినట్లు ఎక్స్‌లో ప్రకటించారు. కేరళలో ఈ గౌరవం పొందిన మొదటి ఉత్పత్తిగా వాయనాడ్ కాఫీ నిలిచిందని తెలిపారు. ఈ గుర్తింపు వయనాడు రైతుల కష్టానికి, నాణ్యమైన కాఫీ ఉత్పత్తికి నిదర్శనమని ఆమె వివరించారు. ఇది వాయనాడ్ గర్వించే విషయని సంతోషం వ్యక్తం చేశారు.



## బొగ్గు గనులపై కాంగ్రెస్, బీజేపీ కుట్రలు

- సింగరేణి కార్మిక నేతల సమావేశంలో కేటీఆర్ వెల్లడి
- కార్మికుల సమస్యలపై పోరాటానికి కార్యాచరణ
- త్వరలో సింగరేణి కార్మికులతో విస్తృత సమావేశం

హైదరాబాద్: తెలంగాణ బొగ్గుగని కార్మిక సంఘం (టీబీజీకేఎస్) కార్యకలాపాలను ఇకపై సంఘం వ్యవస్థాపక సభ్యుడు, మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ పార్టీ పక్షాన ఇన్‌చార్జిగా పర్యవేక్షిస్తారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రకటించారు. సింగరేణి ప్రాంతానికి చెందిన పార్టీ ఎమ్మెల్యేలు, ఇన్‌చార్జిలు,

## వర్షాకాల సమావేశాల్లో 12 బిల్లులు

**జస్టిస్ వర్మపైన అభిశంసన తీర్మానం కూడా**

**21 నుంచి ఆగస్టు 21దాకా సమావేశాలు**

న్యూఢిల్లీ: వచ్చేవారం మొదలవుతున్న పార్లమెంటు వర్షాకాల సమావేశాల్లో 12 బిల్లులకు ఆమోద ముద్ర వేయించుకోవాలని మోదీ ప్రభుత్వం భావిస్తోంది. వీటిలో కొన్ని ఇప్పటికే ప్రవేశపెట్టినవి కాగా.. సుపరిపాలన ద్వారా క్రీడల్లో నైతిక ఆచరణలు, భౌగోళిక వారసత్వ ప్రదేశాలు, అవశేషాల పరిరక్షణ బిల్లు సహా 8 బిల్లులు కొత్తగా రానున్నాయని లోక్‌సభ సచివాలయం అంతర్గత బులెటిన్‌లో పేర్కొంది. ఆదాయ పన్ను సవరణ బిల్లు, ప్రస్తుత సాంకేతిక శకానికి వర్తించని పురాతన నిబంధనల తొలగింపునకు జన విశ్వాస్ సవరణ



# చికిత్సతో క్షయ వ్యాధి నియంత్రణ



మందమర్రి జులై 16: వార్త మిర్రర్ ప్రతినిధి : క్షయవ్యాధి అనేది ఒక తీవ్రమైన వ్యాధి అని చికిత్సతో దానిని నయం చేయవచ్చునని, ముందుగా గుర్తించి చికిత్స చేయించుకోవడంతో వ్యాధిని నియంత్రించవచ్చునని డాక్టర్ రాపాక రమేష్, డివై డిఎం, హెచ్ఓ సుధాకర్ నాయక్ లు తెలిపారు. బుధవారం పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని పొన్నారం గ్రామపంచాయతీ కార్యాలయంలో డాక్టర్ రాపాక రమేష్ ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించగా, ఈ శిబిరానికి డివై డిఎం, హెచ్ఓ సుధాకర్ నాయక్, మండల ఎంపీడీఓ ఎన్ రాజేశ్వర్, ఎంపిఓ సత్యనారాయణ, గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారి సునీత లు హాజరయ్యారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ, క్షయ వ్యాధి నివారణకై ప్రజలకు అవగాహన కల్పిస్తూ, రెండు వారాలకు పైగా దగ్గు లక్షణాలు ఉంటే క్షయ వ్యాధిగా అనుమానించాలన్నారు. ప్రతి ఆరోగ్య కేంద్రంలో వ్యాధి నిర్ధారణకై తెమడ పరీక్షలు ఉచితంగా చేస్తున్నారని, క్షయ వ్యాధి నిర్ధారణ జరిగితే ఉచితంగా చికిత్స అందిస్తూ, చికిత్స పూర్తయ్యే వరకు ప్రతినెల వెయ్యి రూపాయల చొప్పున పోషణ భత్యాన్ని ప్రభుత్వం అందిస్తుందని తెలిపారు. వ్యాధి నిరోధక శక్తి తక్కువ ఉన్నవారికి ఈ వ్యాధి తొందరగా వ్యాపిస్తుందని, అందుకు అన్ని రకాల పోషకాహారాలు దొరికే ఆహారాన్ని తీసుకోవడం ఉత్తమ మార్గమని తెలిపారు. సత్వరమే వ్యాధి నిర్ధారణ జరిగి, చికిత్స ప్రారంభించి, వ్యాధి వ్యాప్తిని అరికట్టవచ్చునన్నారు. తుంపర్లతో ఒకరి నుంచి ఇంకొకరికి వ్యాప్తి చెందే ఈ వ్యాధి మద్యం సేవించే వారికి, పొగాకు నమిలే వారికి సోకే ప్రమాదం ఎక్కువగా ఉంటుందని తెలిపారు. ఈ శిబిరంలో అవసరం ఉన్నవారికి అన్ని రకాల పరీక్షలు చేశారు. అదేవిధంగా ఎక్స్ రే అవసరం ఉన్నవారిని బెల్లంపల్లి ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి 102 వాహనంలో తీసుకెళ్లి, పరీక్షల అనంతరం తిరిగి మరల తీసుకొని రావడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి హరీష్, ఫీల్డ్ అసిస్టెంట్ ఈద లింగయ్య, పొన్నారం కాంగ్రెస్ నాయకులు మాసు సంతోష్ కుమార్, పెంచాల రాజలింగు, కాపురపు సతీష్, నీలం ఆనంద్, గోసికే వినయ్, నీలం రవి, ఎంఎల్హెచ్పి లు డాక్టర్ విష్ణుతేజ , భవానీ, అభిజ్ఞ ,శరత్, ఎన్విహెచ్పిపి జిల్లా ఇంచార్జీ మధుబాబు, ఐసీటీసీ కౌన్సిలర్ శ్రీలత, ఆర్బిఎస్కే సిబ్బంది డాక్టర్ పద్మ శ్రీ, ఫార్మాసిస్ట్ అజయ్, ఏఎన్ఎం శ్రీలత ,సూపర్వైజరు కళావతి, విజయ, టిబి సూపర్వైజర్ కుమార్, ఏఎన్ఎం లు గ్లోరి,శంకరవ్వ,జ్యోతి, హెచ్ఏ మధుసుధన్ ,కుమారస్వామి, ఎన్జీవో లు కీరవాణి, లక్ష్మి, ఆశా లు పాల్గొన్నారు.

# ఆధార్ సెంటర్‌కు తాళం ఇబ్బంది పడుతున్న ప్రజానీకం


**పది రోజులుగా ఆధార్ సెంటర్ కు తాళం**

**ఇబ్బందులు ఎదుర్కొంటున్న వృద్ధులు గర్భిణీ స్త్రీలు చిన్నపిల్లల తల్లిదండ్రులు**

**సంబంధిత అధికారులు ఆధార్ సెంటర్ నిర్వాహకులపై చర్యలు తీసుకోవాలి**



దేవరకొండ జులై 16 వార్త మిర్రర్ : దేవరకొండ మండల కేంద్రంలో ఆధార్ సెంటర్ సంబంధిత అధికారులకు ఎటువంటి సమాచారం ఇవ్వకుండా మూసివేయడంతో ఇబ్బంది పడుతున్న సామాన్య ప్రజలు.. దేవరకొండ మండల కేంద్రంలో స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఉన్నటువంటి ఆధార్ సెంటర్ గత పది రోజులుగా మూసివేయడంతో సుదూర ప్రాంతాల నుండి ఆధార్ అప్డేట్ కోసం పేరు మార్పిడి కోసం వివిధ రకాల కారణాలతో నిత్యం పదుల సంఖ్యలో వచ్చే సామాన్య మానవులు ఇబ్బందులకు గురవుతున్నారు. ఈ విషయమై స్థానిక ప్రజలను విచారించగా గత పది రోజులుగా ఆధార్ సెంటర్ మూసివేసి ఉందని ఆధార్ సెంటర్ పై సాంకేతిక కారణాలతో ఆధార్ సెంటర్ పనిచేయడం లేదని ఆధార్ సెంటర్ తలుపులపై ఒక కాపీని అతికించారని సంబంధిత ఆధార్ సెంటర్ నిర్వాహకుడికి ఫోను ద్వారా సమాచారం కోసం సంప్రదించగా వారు ఎవరికి స్పందించడం లేదని ప్రజలు వాపోయారు నిత్యం సుదూర ప్రాంతాల నుండి దేవరకొండ ఆధార్ సెంటర్ కు వచ్చి వెళ్తున్నామని ప్రజలు అసహనం వ్యక్తం చేశారు. దాదాపుగా పది రోజుల నుండి నిత్యం పనులు మానుకొని వచ్చి వెళ్తున్నామని సంబంధిత నిర్వాహకులకు ఫోన్ ద్వారా సంప్రదించిన ఎటువంటి సమాచారం తెలపడం లేదని వృద్ధులు గర్భిణీ స్త్రీలు చిన్నపిల్లల తల్లిదండ్రులు మండిపడ్డారు. ఈ విషయమై పత్రిక మిత్రులు సంబంధిత అధికారులకు ఫోన్ ద్వారా సమాచారం అందించినప్పటికీ వారికి ఈ విషయంపై నిర్వాహకులు ఎటువంటి సమాచారం ఇవ్వలేదని సంబంధిత అధికారులు తెలియజేశారు. స్థానిక ప్రజలు ఇలాంటి ఆధార్ సెంటర్ నిర్వాహకులు వల్ల సామాన్య ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఇలాంటి వారిపై ప్రభుత్వపరమైన చర్యలు తీసుకుంటూ ప్రజలకు ఇబ్బంది కలగకుండా ఆధార్ సెంటర్ ను సక్రమంగా నడిపే వారికి ఇవ్వాలని ప్రజలు కోరారు. అదేవిధంగా గతంలో కూడా ఇదే విధంగా ఆధార్ సెంటర్ నిర్వాహకులు ప్రవర్తించారని ఇలాంటి సంఘటన మళ్లీ పునరావృతం కాకుండా ఇలాంటి వారిపై ప్రభుత్వపరమైన చర్యలు తీసుకోవాలని ప్రజలు సంబంధిత అధికారులను కోరుతున్నట్టు తెలిపారు.



# ఇసుక తవ్వేస్తాం..దోచేస్తాం

**దారి తప్పుతున్న ఉచిత ఇసుక.. సర్కారు ఆదాయానికి గండి**

**రఘుపతి పేటలో అక్రమ ఇసుక రవాణా**

కల్వకుర్తి జూలై 16 వార్త మిర్రర్ ప్రతినిధి:-దుందిబి వాగు నుండి ఇసుక అక్రమ రవాణా యథేచ్ఛగా సాగుతోంది. ఇసుకాసురులకు కాసుల పంట కురిపిస్తోంది. దీంతో అక్రమ ఇసుక రవాణా మూడు పువ్వులు ఆరు కాయలుగా సాగుతోంది. కల్వకుర్తి మండల పరిధి రఘుపతి పేట దుందుభి వాగు నుండి రాత్రి పగలు తేడా లేకుండా ఏదేచ్ఛగా అక్రమ ఇసుక రవాణా చేస్తున్నారు, ప్రభుత్వం అనుమతులు ఇచ్చింది అంటూ చెల్లరేగుతున్న ఇసుక ట్రాక్టర్లు టిప్పర్లు అధికారుల అండదండలతో కనుసైగల్లో కనుమరుపైపోతున్నారు. అధికారులు మారి కొత్త అధికారులు వచ్చిన చలనం లేకుండా ఇసుక తరలిస్తున్నారు.అక్రమ ఇసుక వాహనాల ద్వారా రోడ్లు గుంతలు పడి వేగవంతంగా అడ్డు అదుపు లేకుండా వస్తుండడం వలన రాకపోకలకు ఆటంకం కలుగుతుంది, అంతేకాకుండా ప్రజల ఇండ్లలో దుమ్ము దూలి దూరి గ్రామాల ప్రజలు అస్తవ్యస్తల పడుతున్నారు, మరి ఇంత అవస్థ పడుతున్న అధికారులు పట్టించుకోకపోవడం గమనార్ధమని చుట్టుపక్కల గ్రామాల ప్రజలు వా పోతున్నారు. ఇప్పటికైనా అధికారులు అక్రమ ఇసుక మాఫియాను అడ్డుకొని వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని పలు గ్రామాల ప్రజలు కోరుకుంటున్నారు.

# ‘బనకచర్ల’ను ఏపీ ప్రస్తావించలేదు.. మేం ఆపమనలేదు

**(మొదటి పేజీ తరువాయి)**

విజయంగా అభివర్ణించారు. ముఖ్యమంత్రుల సమావేశం పూర్తిగా ఇన్‌ఫార్మల్‌గానే సాగిందని, కేంద్రం ఎటువంటి ఎజెండా పెట్టుకోకుండా, కేవలం ఒక వేదికను ఏర్పాటు చేసి మధ్యవర్తిలా మాత్రమే వ్యవహరించిందని తెలిపారు. బుధవారం ఢిల్లీలో కేంద్ర మంత్రి సీఆర్ పాటిల్ అధ్యక్షతన జరిగిన తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ సీఎంలు, నీటిపారుదల శాఖల మంత్రులు, అధికారుల సమావేశం అనంతరం..రేవంత్‌రెడ్డి, మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మీడియాతో మాట్లాడారు.



**అపెక్స్ కౌన్సిల్ సమావేశం కాదు**

‘జరిగింది అపెక్స్ కౌన్సిల్ సమావేశం కాదు. కేవలం ముఖ్యమంత్రుల స్థాయిలో జరిగిన ఒక అనధికార సమావేశం. కృష్ణా, గోదావరి నదీ జలాల సమస్యల పరిష్కారం కోసం ఏర్పాటు చేస్తున్న కమిటీ అన్ని అంశాలను గుర్తించి పరిష్కారానికి చర్యలు తీసుకుంటుంది. పార్లమెంటులో చేసిన రాష్ట్ర పునర్విభజన చట్టంలోని అంశాల అమలు నిబద్ధతకే దిక్కు లేదు. ఏ విషయంలోనైనా నమ్మకంతో ముందుకు పోవాలి తప్ప, అనుమానించుకుంటూ పోతే ఏ సమస్యలూ పరిష్కారం కావు..’ అని ముఖ్యమంత్రి (విలేకరుల ప్రశ్నకు జవాబు) అన్నారు. ద‘కృష్ణా, గోదావరి నదీ జలాల వినియోగంపై రెండు రాష్ట్రాలకూ అనుమానాలున్నాయి. అందుకే టెలీమెట్రీ పరికరాలు యుద్ధ ప్రాతిపదికన ఏర్పాటు చేయాలని నిర్ణయించాం. ఎవరెన్ని నీళ్లు వాడుతున్నారోనన్న రాష్ట్రాల సందేహాలకు ఇది శాశ్వత పరిష్కారం చూపిస్తుంది. కాబట్టి అవసరమైతే తెలంగాణ నిధులతోనే యుద్ధ ప్రాతిపదికన అన్ని పాయింట్లలో టెలీమెట్రీ ఏర్పాటు చేస్తాం. గోదావరి బోర్డు హైదరాబాద్‌లో, కృష్ణా బోర్డు ఆంధ్రప్రదేశ్‌లో ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకున్నాం. శ్రీశైలం డ్యాం మరమ్మతులు తక్షణమే చేపట్టేందుకు ఏపీ అంగీకరించింది. ఈ నాలుగు అంశాలపైనే ఈసారి చర్చ సాగింది. టెలీమెట్రీ ఏర్పాటుతో పాటు శ్రీశైలం డ్యాం మరమ్మతులకు ఏపీని ఒప్పించడం కూడా రాష్ట్రం సాధించిన విజయమే. ఈ విషయంలో ఎలాంటి ఊహాగానాలకు తావు లేదు. కమిటీ ఏర్పాటు అయిన 30 రోజుల్లోగా సమస్యలను పరిష్కరించాలనే లక్ష్యంతో ముందుకు వెళ్తున్నాం..’ అని రేవంత్‌రెడ్డి చెప్పారు.

**కేసీఆర్ రాష్ట్ర హక్కులు ఏపీకి ధారాదత్తం చేశారు**

‘గత సీఎం కేసీఆర్ తెలంగాణ హక్కులను ఏపీకి ధారాదత్తం చేశారు. గత ప్రభుత్వ హయాంలో జరిగిన అపెక్స్ కౌన్సిల్ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను కూడా అమలు చేయలేకపోయారు. పదేళ్లు అధికారంలో ఉండి ఏం సాధించారు? కనీసం బోర్డుల కార్యాలయాలు ఎక్కడ ఉండాలో కూడా నిర్ణయించలేకపోయారు. కానీ మేము సమస్యలను పరిష్కరించుకునే దిశగా అడుగులు వేస్తున్నాం. మా హయాంలో పలు అంశాలు చర్చల స్థాయికి రావడం, నాలుగు అంశాలపై స్పష్టమైన నిర్ణయాలు రావడం తెలంగాణ సాధించిన విజయం. కానీ కొందరు అధికారం కోల్పోయిన బాధతో ఈ చర్చలు సఫలమవ్వకూడదని చూస్తున్నారు..’ అని సీఎం విమర్శించారు. ఈ సమావేశంలో కేంద్రం కేవలం మధ్యవర్తిగా మాత్రమే వ్యవహరించిందని, జలశక్తి మంత్రి ఈ విషయంలో ఎవరి పక్షాన నిలబడకుండా ఒక న్యాయమూర్తిలా వ్యవహరించారని కితాబు ఇచ్చారు.

**సమావేశం ఫలప్రదం: ఏపీ మంత్రి నిమ్మల**

కేంద్ర జలశక్తి మంత్రి ఆధ్వర్యంలో బుధవారం ఢిల్లీలో జరిగిన రెండు తెలుగు రాష్ట్రాల సీఎంల సమావేశం ఫలప్రదమైనట్లు ఏపీ జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు మీడియాకు చెప్పారు. భేటీ స్నేహపూరిత, సుహృద్భావ వాతావరణంలో జరిగిందని అన్నారు. కేంద్రం ఏర్పాటు చేసే కమిటీ సీడబ్ల్యూసీ ఆధ్వర్యంలో పనిచేస్తుందని తెలిపారు.

### ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్..

# తెలంగాణ గ్రామీణ బ్యాంక్ మార్పుతో రైతులకు కష్టాలు!

**(ఐ ఎఫ్ ఎస్ సి) మారినందున రైతులకు అందని రుణమాఫీ.!**

**యాదాద్రి జిల్లాలో రైతులు పొందిన రుణాలు 28.42 కోట్ల రూపాయల మాఫీ జరగలేదు.!**

**ప్రభుత్వం స్పందించి రైతు సమస్యలను పరిష్కరించాలని కోరారు: డాక్టర్ ర్యాకల శ్రీనివాస్**




యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి : జనవరి 2025న ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్ తెలంగాణ గ్రామీణ బ్యాంక్ గా రూపాంతరం చెంది బ్యాంకు యొక్క (ఐ ఎఫ్ స్ సి)కోడ్ మారినందున యాదాద్రి భువనగిరి జిల్లా రైతులు పొందిన రుణాలు 28. 42 కోట్ల రూపాయల మాఫీ జరగలేదని ఇట్టి రుణమాఫీ కి సంబంధించిన వివరాలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి రైతు సమస్యలను పరిష్కరించాలని ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డికి గుర్తు చేశారు



## మెట్టుగూడలో ఘనంగా ఫలహారం బండి ఊరేగింపు

సికింద్రాబాద్, వార్త మిర్రర్ జూలై 16 ... మెట్టుగూడ డివిజన్ బిజెపి నాయకులు సి. రాజేంద్ర ముదిరాజ్ ఆధ్వర్యంలో గత 9 సంవత్సరాలుగా మెట్టుగూడలో అమ్మవారి పలహారం బండి ఊరేగింపు నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా కనుల పండుగ ఈ సంవత్సరం కూడా ఘనంగా ఫలహారం బండి ఊరేగింపు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల సారంగపాణి హాజరై అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు హన్మంతు ముధిరాజ్ , నాగరాణి , జె.ప్రకాష్ మమత, బాబు, అనూష, మంజుల హనుమంతు, విజయ్, నాగేందర్,సాయి గణేష్, వెంకట్ సాయి తో పాటు స్థానికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.




## రెడ్ స్టార్ సింగర్ ఆలపించిన అడవిలో సాంబశివుడు సిడి ఆవిష్కరించిన భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ క్యామ మల్లేష్

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి : ప్రముఖ గేయ రచయిత, ప్రజా పాట సింగర్, రెడ్ స్టార్ సుక్క రాంనర్సయ్య గానం చేసిన, అడవిలో సాంబశివుడు సిడిని బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, భువనగిరి పార్లమెంటు నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇన్చార్జి క్యామ మల్లేష్ చేతుల మీదుగా అడవిలో సాంబశివుడు సిడిని ఆవిష్కరించారు ఈ కార్యక్రమంలో బీసీ విద్యార్థి సంఘం స్టేట్ ప్రెసిడెంట్ దేవరకొండ నగేష్, సినీ యాక్టర్ సల్మాన్ రాజు, బాల పాండు రెబల్ స్టార్ అభిమానులు తదితరులు పాల్గొన్నారు ఈ సందర్భంగా క్యామ మల్లేష్ మాట్లాడుతూ రెడ్ స్టార్ సింగర్ సుక్క రాంనర్సయ్య పాటలు ప్రజల హృదయాలను కదిలిస్తాయని, అధరుడు “బెదరుడు”ముక్కు సూటిగా మాటలు పాటలతో తెలంగాణ ప్రజలను ఆకట్టుకున్న రెడ్ స్టార్ సింగర్ ప్రతిపాట ప్రజల హృదయాలను గెలుస్తుందని ఈ పాట కూడా ప్రజలను చైతన్య పరచాలని తెలిపారు



## రాయికల్ మండలంలో లబ్దిదారులకు ప్రొసీడింగ్ పత్రాలు పంపిణీ

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి జులై 16 : జగిత్యాల జిల్లా రాయికల్ మండలం లో, తాట్లవాయి, బోర్నపెల్లి, కిష్టంపేట, బోర్నపెల్లి, కుమ్మరిపల్లి, అయోధ్య, ఉప్పుమడుగు, అల్లీపూర్, సింగరావుపేట మరియు మండలం లోని అన్ని గ్రామాలలో గ్రామపంచాయతీ ఆవరణలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ఇందిరమ్మ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ప్రొసీడింగ్ పత్రాలు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో లబ్ధిదారులు, కార్యదర్సులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ వైఫల్యంతోనే బిఆర్ఎస్ లో చేరికలు - దశరథ్ నాయక్

కల్వకుర్తి కడ్తాల్  జూలై 16 వార్త మిర్రర్ ప్రతినిధి:- తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ పూర్తిగా వైఫల్యానికి గురైందని, ప్రజా పాలన పేరుతో అడ్డదారిలో అధికారంలోకి వచ్చిన రేవంత్ సర్కార్ తో ప్రజలు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని కడ్తాల్ మాజీ జెడ్పిటిసి, బీఆర్ఎస్ నేత జర్పుల దశరథ్ నాయక్ అన్నారు. రేవంత్ రెడ్డి సర్కార్‌కు పరిపాలనపై సరైన అవగాహన లేక రాష్ట్రాన్ని భ్రష్టు పట్టించారని మండిపడ్డారు. కెసిఆర్ పాలనతో పోలిస్తే రేవంత్ పాలన నక్కకు నాగలోకానికి ఉన్నంత తేడా ఉందని అన్నారు. తెలంగాణ ప్రజలు మళ్లీ కెసిఆర్ జైపాల్ యాదవ్  నాయకత్వాన్నే కోరుకుంటున్నారని స్పష్టం చేశారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు తగిన బుద్ధి గుణపాఠం చెప్తారన్న నమ్మకం ఆయన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మక్తమాదారం గ్రామానికి చెందిన మర్ల రాజేందర్ యాదవ్ కాంగ్రెస్ పార్టీని వీడి బీఆర్ఎస్ పార్టీలో చేరారు. కేసీఆర్ పై నమ్మకంతో గులాబీ గూటికి చేరిన రాజేందర్ యాదవ్‌కు బీఆర్ఎస్ కండువా కప్పి పార్టీ నేతలు స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సులోచన సాయిలు భాగ్యమ్మ జంగయ్య  గ్రామ కమిటీ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్ నాయకులు జలీల్ చందు సోమ్లా కిషన్ జగన్ రాజేష్ శ్రీకాంత్ లచ్చిరాం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మిర్యాలగూడ నూతన తహసిల్దారుగా ఎస్ సురేష్



మిర్యాలగూడ జూలై 16:- (వార్త మిర్రర్) మిర్యాలగూడ తహసీల్దార్ గా ఎస్. సురేష్ బుధవారం బాధ్యతలు చేపట్టారు. ఇప్పటివరకు మాడ్గులపల్లి తహ సీల్దార్ గా ఉన్న ఆయన బదిలీపై ఇక్కడికి వచ్చారు. ఇం చార్జి తహసీల్దార్ అయిన సబ్ కలెక్టరేట్ పరిపాలన అధి కారి శ్రీనివాస్ శర్మ నుండి చార్జ్ తీసుకున్నారు. నెల రోజు లుగా తహసీల్ కార్యాలయం ఇంచార్జి పాలనలో ఉంది.



## సాగర్ ఎడమ కాలవకు సాగునీరు విడుదల చేయాలి

### ఎన్ఎస్పి డివిజన్ ముందు రైతుల ధర్నా

మిర్యాలగూడ, జూలై 15:- (వార్త మిర్రర్) : నాగార్జునసాగర్ ఎడమ కాల్వ ఆయకట్టుకు సాగునీరు విడుదల చేయాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, సిపిఎం రాష్ట్ర నాయకులు డబ్బికార్ మల్లేష్ డిమాండ్ చేశారు. రైతు సంఘం ఆధ్వర్యంలో బుధవారం స్థానిక ఎన్ఎస్పీ డివిజన్ కార్యాలయం ఎదుట రైతులు ధర్నా నిర్వహించారు. అనంతరం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాగార్జునసాగర్ ఎడమ కాల్వ ఆయకట్టు రైతులు సాగునీటి కోసం ఎదురుచూస్తున్నారన్నారు. సాగర్ ప్రాజెక్టులో ప్రస్తుతం 560 అడుగుల మేర నీరు చేరిందన్నారు. శ్రీశైలం డ్యాం నుండి సాగర్ ప్రాజెక్ట్ కు రోజు 50 వేల క్యూసెక్కుల వరద నీరు వస్తుందని, ప్రాజెక్ట్  పూర్తిగా నిండే అవకాశం ఉన్నందున సాగర్ ఎడమ కాలవకు సాగునీరు విడుదల చేసి వానకాలం సాగు పనులలో ఉన్న రైతులందరికీ మేలు చేసి ఆదుకోవాలని వారు కోరారు. ప్రాజెక్టులో ఉన్న నీటిని సాగు, తాగు నీరు పేరిట ఆంధ్రా, ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నారని ఆరోపించారు. ప్రాజెక్టులో ముందుగా ఎడమ కాల్వ  ఆయకట్టుకు సాగు నీటిని విడుదల చేయాలని కోరారు. నీటి విడుదల షెడ్యూల్ వెంటనే ప్రకటించాలని డిమాండ్ చేశారు. పంటల దిగుబడి అధికంగా రావడానికి, ప్రభుత్వ యంత్రాంగం, ఎన్ఎస్పి అధికారులు సహకరించాలని రైతులకు న్యాయం చేయాలని వారు కోరారు. కార్యక్రమంలో కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షులు పాల్వాయి రామ్ రెడ్డి, మండల కార్యదర్శి కోట్ల శ్రీనివాస్ రెడ్డి, మండల అధ్యక్షులు పోలేపల్లి గోవింద్ రెడ్డి, గాయం వీరారెడ్డి , లిఫ్ట్ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు పాదూరి శశిధర్ రెడ్డి, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు, మండల పార్టీ కార్యదర్శి ఎం.రవినాయక్, కోటిరెడ్డి, రైతు సంఘం జిల్లా నాయకులు చౌగాని వెంకన్న, పీఏసీఎస్ డైరెక్టర్ వస్కుల సూర్యం పాల్గొన్నారు.



## పేద విద్యార్థుల కోసం నా సొంత ఖర్చులతో శిక్షణా కార్యక్రమం ప్రారంభిస్తాను  కేఎల్ఆర్

వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి .... జూలై 1 6 ... మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్, మాజీ ఎమ్మెల్యే కిచన్నగారి లక్ష్మారెడ్డి  పేద విద్యార్థుల భవిష్యత్తును మారుస్తున్న అభిప్రాయంతో స్ఫూర్తిదాయకమైన శిక్షణా యజ్ఞాన్ని ప్రారంభించనున్నట్లు ప్రకటించారు.తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ వర్గాలకు చెందిన పేద విద్యార్థుల కోసం తన సొంత ఖర్చులతో లీడ్ ఇండియా శిక్షణ తరగతులను నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఈ శిక్షణా కార్యక్రమం ద్వారా రెండు నుంచి మూడు లక్షల మంది విద్యార్థులకు ప్రయోజనం చేకూరేలా తన ప్రణాళిక ఉందని ఆయన స్పష్టం చేశారు.ఈ విషయాన్ని ఆయన రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కి తెలియజేశారు. ఇప్పటి వరకు వేలాది మంది విద్యార్థులకు ఉచితంగా శిక్షణ కల్పించి, వారి జీవితాల్లో నూతన అధ్యాయాలు ప్రారంభించడంలో తన పాత్ర ఎంతో కీలకమైందని కేఎల్ఆర్  పేర్కొన్నారు. కేఎల్ఆర్ సేవలకు కృతజ్ఞతలు తెలుపుతూ మంత్రి  అడ్లూరి లక్ష్మణ్  అభినందనలు తెలియజేశారు. విద్యారంగంలో ఇటువంటి ప్రజోపయోగ కార్యక్రమాలు రాష్ట్రానికి ఆదర్శంగా నిలుస్తాయని కొనియాడారు.పేద విద్యార్థులకు గుణాత్మక శిక్షణ అందించాలన్న కేఎల్ఆర్ సంకల్పం, రాష్ట్ర యువతకు ఆశావహ భవిష్యత్తు కోసం వెలుగు కాంతిగా నిలుస్తుందని  మంత్రి తెలియజేశారు.ఈ కార్యక్రమంలో లీడ్ ఇండియా సభ్యులు పాల్గొన్నారు.

# బీసీ రిజర్వేషన్ బిల్లు తక్షణమే షెడ్యూల్9లో చేర్చాలి



మిర్యాలగూడ, జూలై 16:-( వార్త మిర్రర్) తెలంగాణ అసెంబ్లీలో చేసిన బీసీ రిజర్వేషన్ల చట్టాన్ని తక్షణమే కేంద్ర ప్రభుత్వం షెడ్యూల్ తొమ్మిదిలో చేర్చాలని బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు డిమాండ్ చేశారు.బుధవారం నాడు నల్లగొండ జిల్లా మిర్యాలగూడ సబ్ కలెక్టర్ కార్యాలయం ముందు బిసి హక్కుల సాధన సమితి ఆధ్వర్యంలో జరిగిన ధర్నాను ఉద్దేశించి ఆయన ప్రసంగిస్తూ కేంద్ర ప్రభుత్వం 2019 సంవత్సరంలో అగ్రవర్ణాల పేదల కోసం అంటూ 103వ రాజ్యాంగ సవరణ చేసి పది శాతం రిజర్వేషన్ ఇవ్వడానికి పార్లమెంట్లో బిల్లు తెచ్చి రిజర్వేషన్ అమలు చేస్తున్న విధంగానే 2025లో కులగణన చేసి జనాభా దామాషా  ప్రకారం బీసీలకు 50% విద్యా ఉద్యోగ చట్టసభల్లో రిజర్వేషన్లు అమలు చేయడానికి రాష్ట్రపతి ఉత్తర్వుల ద్వారా కమిషన్ ఏర్పాటు చేయాలని, బీసీలకు కేంద్రంలో ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేసి రెండు లక్షల కోట్ల రూపాయల ప్రత్యేక బడ్జెట్ను కేటాయించాలని ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద బీసీలకు దళితులకు పక్కా ఇళ్ల నిర్మాణానికి 10 లక్షల రూపాయలు కేటాయించాలని ప్రభుత్వ మరియు ప్రైవేటు రంగంలో బీసీలకు 50% రిజర్వేషన్లు అమలు చేయాలని విద్యా హక్కు చట్టం ప్రకారం బిసి ఎస్సి ఎస్టి మైనారిటీ వర్గాల పిల్లలకు నాణ్యమైన ఉచిత విద్య అందుబాటులోకి తేవాలని కార్పొరేట్ పాఠశాల కళాశాల యూనివర్సిటీలలో వీరందరికీ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలే ఫీజులు చెల్లించే విధంగా ఈ పార్లమెంటు సమావేశాల్లోనే చట్ట సవరణ చేయాలని బీసీల ఆర్థిక అభివృద్ధికి చేతివృత్తుల వారికి చిన్న మధ్య తరహా పరిశ్రమ నెలకొల్పడానికి చిరు మధ్య తరహా వ్యాపారులకు ఐదు లక్షల రూపాయల నుంచి కోటి రూపాయల వరకు 50% సబ్సిడీతో కూడిన రుణాలు మంజూరు చేయాలని ఇందుకు బ్యాంకులకు కేంద్ర ప్రభుత్వమే గ్యారెంటీగా ఉండాలని డిమాండ్ చేశారు ధర్నా కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం నల్లగొండ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బంటు వెంకటేశ్వర్లు బీసీ హక్కుల సాధన సమితి నాయకులు  చేగొండి మురళి జిల్లా గౌరవాధ్యక్షుడు చిలక రాజు శ్రీను అమరారపు పున్నయ్య తాళ్ల వెంకన్న,,పరికె భరత్  శీను, సత్యం, సూరయ్య నాగేశ్వరరావు , సాంబశివరావు,కృష్ణమూర్తి జయప్రతాప్  పాల్గొన్నారు

# గురుకులాలలో ఖాళీలు, బ్యాక్ లాగ్ సీట్లను భర్తీ చేయాలి డిమాండ్

### చిన్న చిన్న సమస్యలకు గురుకులాల సెక్రటరీ దగ్గరకు వెళ్ళండని తల్లిదండ్రులను ఇబ్బంది పెట్టొద్దు

### మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ మల్లేష్



మిర్యాలగూడ జూలై 16:-( వార్త మిర్రర్) రాష్ట్ర ప్రభుత్వం  ప్రభుత్వ విద్యను బలోపేతం చేయడంలో పూర్తిగా విఫలమైందనీ మునిసిపల్ మాజీ వైస్ చైర్మన్ డబ్బికార్ మల్లేశ్ అన్నారు. బుధవారం ఎస్ఎఫ్ఐ డివిజన్ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ  రాష్ట్రంలో లిక్కర్ శాఖకు మంత్రిని కేటాయించి విద్యాశాఖకు ప్రత్యేక మంత్రిని కేటాయించకపోవడం సిగ్గుచేటన్నారు. తెలంగాణ రాష్ట్రంలో పేద వర్గాలకు చెందిన విద్యార్థులు గురుకులాలలో చదువుతున్న రాష్ట్ర ప్రభుత్వం గురుకులాలలో ఖాళీగా బ్యాక్ లాగ్ సీట్లను భర్తీ చేయకపోవడం వల్ల పేద వర్గాలకు చెందిన విద్యార్థులు ప్రభుత్వ ఉచిత విద్యను దూరం అవుతున్నారని తద్వారా విద్యార్థుల తల్లిదండ్రులు వేలాది రూపాయలతో ప్రైవేట్ పాఠశాల పంపించి విద్యార్థులను చదివిస్తున్నారన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ గురుకులాలలో చదువుకునే పేద మధ్యతరగతి విద్యార్థులు సీట్ల సర్దుబాటు విషయంలోనూ ట్రాన్స్ఫర్ల విషయంలోనూ ఎలాంటి చిన్న తప్పు ఉన్న మాకేమి సంబంధం లేదు గురుకులాల సెక్రటరీ కలవండి  అంటూ జిల్లాలో ఉన్న గురుకులాల సెక్రటరీలు ఆర్సిఓలు  పేద మధ్యతరగతి విద్యార్థులను, వారి  తల్లిదండ్రులను  ఇబ్బందులకు గురి చేస్తున్న రాష్ట్రంలో సంబంధిత శాఖల మంత్రులు నిద్రపోతున్నారా అని ప్రశ్నించారు. తక్షణమే ఖాళీగా వున్నా గురుకులాల  సీట్ల విషయంలో, ట్రాన్స్ఫర్ లో విషయంలో గురుకులాల సెక్రటరీలు, జిల్లా ఆర్సిఓలకు కనీస పరిమితులతోనైనా  వెసులుబాటు కల్పించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో రాష్ట్రంలో అన్ని గురుకులాల సెక్రటరీ కార్యాలయాలను ముట్టడిస్తామని హెచ్చరించారు.కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ కేంద్ర కమిటీ సభ్యుడు శంకర్ జిల్లా  అధ్యక్షుడు ఆకారపు నరేష్, ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యుడు కుర్ర సైదానాయక్ జిల్లా కమిటీ సభ్యులు ధీరావత్ వీరన్న, సంపత్, నుమన్, డివిజన్ నాయకులు మనీ, అనిల్ తరుణ్ కిరణ్ వెంకటేష్ రఘు కుమార్ పాల్గొన్నారు.

# బడంగ్‌పేట్ కార్పొరేషన్ కార్యాలయం ఎదుట బిజెపి నేత రిలే నిరాహార దీక్ష

### కబ్జాలకు గురైన పార్క్ స్థలాలను వెంటనే కార్పొరేషన్ ఆధీనంలోకి తీసుకోవాలి

### బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్  భూ కబ్జా అక్రమార్కులకు అడ్డగా మారింది: శ్రీరాములు అందెల



వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి .... జూలై 1 6 ... మహేశ్వరం నియోజకవర్గం బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బిజెపి అధ్యక్షులు రాళ్లగూడెం రామకృష్ణారెడ్డి మరియు రామిడి వీరకర్ణ రెడ్డిల ఆధ్వర్యంలో అన్యాక్రాంతం అవుతున్న పార్కు స్థలాలను పరిరక్షించాలని కోరుతూ బడంగ్ పేట్ కార్పొరేషన్ కార్యాలయం ఎదుట  రిలే నిరాహార దీక్ష చేపట్టారు..వారికి మద్దతుగా  బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మహేశ్వరం నియోజకవర్గ బిజెపి ఇన్చార్జ్ అందెల శ్రీరాములు రంగారెడ్డి రూరల్ జిల్లా మాజీ అధ్యక్షులు బొక్క నరసింహా రెడ్డి  దీక్షా శిబిరానికి చేరుకొని సంఘీభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా శ్రీరాములు మాట్లాడుతూ ప్రభుత్వ అధికారులు మరియు అధికార పార్టీ నాయకులు కలిసి కార్పొరేషన్ను అవినీతిలో ముంచారని మండిపడ్డారు. కార్పొరేషన్ లో కొన్ని వేల గజాల పార్కు స్థలాలు అన్యాక్రాంతం అవుతున్నాయని దీనిపై భారతీయ జనతా పార్టీ నాయకులు అధికారులకు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసిన చర్యలు తీసుకోకుండా కబ్జాదారులకు సహకరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ మరియు బిఆర్ఎస్ ఇరు పార్టీలు ఒకరికి ఒకరు సహకరించుకుంటూ కబ్జాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. కబ్జాలకు గురైన పార్క్ స్థలాలను వెంటనే కార్పొరేషన్ ఆధీనంలోకి తీసుకొని కబ్జాదారులపై చర్యలు తీసుకోవాలని లేనియెడల ఉద్యమం మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జాతీయ కిసాన్ మోర్చా నాయకులు పాపయ్య గౌడ్, బిజెపి రాష్ట్ర నాయకులు కొలన్ శంకర్ రెడ్డి,  జిల్లా ప్రధాన కార్యదర్శి మిద్దె సుదర్శన్ రెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ దేవేందర్ రెడ్డి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు తర్రే మల్లేష్ యాదవ్, మాజీ కార్పొరేషన్ అధ్యక్షులు చెరుకుపల్లి వెంకట్ రెడ్డి, రాష్ట్ర ఓబిసి మోర్చా నాయకులు నడి కుడ యాదగిరి, ఏనుగు ప్రభాకర్ రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి మద్ది రాజశేఖర్ రెడ్డి, మాజీ ఫ్లోర్ లీడర్ తోట శ్రీధర్ రెడ్డి, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ దడిగ శంకర్, మాజీ కార్పొరేటర్లు నిమ్మల సునీత శ్రీకాంత్ గౌడ్ గడ్డం లక్ష్మారెడ్డి, మాజీ ఎంపీటీసీ సభ్యులు ఏనుగు రామిరెడ్డి, సహకార బ్యాంకు డైరెక్టర్ పేతుల పుల్లారెడ్డి బిజెపి సీనియర్ నాయకులు నవారు శ్రీనివాస్ రెడ్డి, పోరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, రేసు నరసింహారెడ్డి, పాలు బాయ్ లక్ష్మణ్, నిమ్మల రవికాంత్ గౌడ్, శశివర్ధన్ రెడ్డి, సైదులు, రాంబాబు గౌడ్, రాష్ట్ర ఓబిసి మూర్చ నాయకులు లాలా సందీప్, రవి గౌడ్, కుంటి భాస్కర్, మంత్రి మహేష్, సాయి సంతోష్, కొండల్ యాదవ్, బిజెపి మరియు బీజేవైఎం నాయకులు పాల్గొన్నారు.



## మియాపూర్ శ్రీ కనక దుర్గా కాళీ మాతా ఆలయంలో అంగరంగ వైభవంగా శాకాంబరీ ఉత్సవం..

### కన్నుల పండుగలా వేడుక వందలాది భక్తుల సందర్శన..

శేరిలింగంపల్లి వార్త మిర్రర్ :మియాపూర్ బస్ బాడీ వద్ద గల శ్రీ కనకదుర్గా కాళీమాతా ఆలయంలో  ఆలయ ప్రధాన అర్చకులు మాన్య సందీప్ మహరాజ్ ఆధ్వర్యంలో కనక దుర్గా కాళీ మాతా ఆలయ కమిటీ అధ్యక్షులు బండారు వినయ్ రాజ్ ముదిరాజ్, బండారు మోహన్ ముదిరాజ్, జనరల్ సెక్రటరీ లు బి.ఎస్.ఎన్ సాయి యాదవ్, శ్రావణ్ నాయుడు ఉపాధ్యక్షులు గుండె దయానంద్ ముదిరాజ్ తదితరుల ఆధ్వర్యంలో అమ్మవారిని శాకాంబరీ రూప అలంకరణ కోసం శాఖాహార కూరకాయలు, ఫలాలతో  తో మాలలు గా తయారు చేసి భక్త మహాశయులు, మహిళలు కృషి చేసి వారి సహకారం తో అమ్మ వారిని అలంకరించి ఘనంగా శాకాంబరీ ఉత్సవం నిర్వహించారు. మునుపెన్నడూ లేని విధంగా అమ్మ వారి శాకాంబరీ ఉత్సవం ను అంగరంగా వైభవం గా కన్నుల పండుగ ల నూతన ఆలయ కమిటి సభ్యులు భక్తి శ్రద్ధలతో అమ్మ వారి కి ప్రత్యేక పూజలు  ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బండారు మోహన్ ముదిరాజ్, బిజెపి మియాపూర్ డివిజన్ ప్రెసిడెంట్ ఆకుల లక్ష్మణ్ ముదిరాజ్, చందు, పట్టాభిరామ్, శ్రీకాంత్, సురేష్, వంశీ , నవీన్, సాయి, అనోక్, ఇంద్రనీల్, మనోజ్, నాని పంతులు తదితరులతో పాటుగా పెద్ద ఎత్తున భక్త  మహాశయులు పాల్గొన్నారు. ఆలయం లో అమ్మ వారిని దర్శించిన భక్త మహాశయులకి కోరిన కోర్కెలు నెరవేరి నిత్యం అమ్మ ఆశీర్వాదములు ఉంటాయని అలాగే గురువారం రోజున చండీ హెూమం నిర్వహించబడుతుందని కావున భక్తులు ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో హజరై అమ్మ వారి కృపా కటాక్షముల కి పాత్రులు కాగలరని శ్రీ  కనక దుర్గా కాళీ మాతా ఆలయ ప్రధాన అర్చకులు మాన్య సందీప్ మహరాజ్, నాని పంతులు, శ్రావణ్ నాయుడు లు ఈ సందర్భంగా తెలియజేశారు.



## తుక్కుగూడలో ఎగ్జిక్యూటివ్ మీటింగ్ లో పాల్గొన్న జ్యోతి బీమ్ భారత్

### ఆషాడ మాసం సందర్భంగా..  గోరింటాకు వేడుకలో పాల్గొన్న.. మహిళ నాయకురాలు

వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి .... జూలై 1 6 ... రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గ మహేశ్వరం మండలం తుక్కుగూడ మున్సిపాలిటీ లోని మహేశ్వరం నియోజకవర్గం ఇన్చార్జి కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి పార్టీ కార్యాలయం వద్ద రంగారెడ్డి జిల్లా మహిళా అధ్యక్షురాలు జ్యోతి బీమ్ భారతి పాల్గొని దిశా నిర్దేశం చేశారు  మహేశ్వరం నియోజకవర్గం మహిళా అధ్యక్షురాలు కందుల సమత ప్రకాష్ ఆధ్వర్యంలో నియోజకవర్గ ఎగ్జిక్యూటివ్ మీటింగ్ మరియు గోరింటాకు వేడుకలు  నిర్వహించడం జరిగింది  ఈ సందర్భంగా మహేశ్వరం నియోజకవర్గం మహిళా అధ్యక్షురాలు సమత ప్రకాష్ మాట్లాడుతూ... వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలలో మహిళలు కాంగ్రెస్ బలోపేతానికి కృషి చేయాలని తెలియజేశారు మహిళా విభాగ కమిటీలు పార్టీ యొక్క నియమాలు చర్చించడం జరిగింది అలాగే ఆషాడం గోరింటాకు సెలబ్రేషన్స్ నిర్వహించడం జరిగింది గత 18 నెలల నుండి చేస్తున్నటువంటి ప్రభుత్వ పథకాలను.. ప్రజల వద్దకు చేర్చాలని సమత ప్రకాష్ తెలియజేశారు.. ముఖ్యంగా.. అధికారంలోకి వచ్చిన వెంటనే మహిళలకి ఉచితంగా ఆర్టీసీ బస్సు. పేదోడి సొంతింటి కల నిజం చేయడం ఇందిరాజమ్మ రాజ్యంలో.. 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు ని మరియు 500 రూపాయలకే గ్యాస్ అందజేయడం  అధికారంలోకి వచ్చిన వెంటనే ఎంతోమందికి ప్రభుత్వ ఉద్యోగాలు అందజేయడం  ముఖ్యంగా పేదోడికి సన్న బియ్యం దేశంలోనే మొట్టమొదటిగా తెలంగాణ రాష్ట్రంలోనే ఇవ్వడం జరిగిందని తెలియజేశారు.. ఈ యొక్క కార్యక్రమంలో.. మాజీ జిల్లా చైర్మన్ అనిత రెడ్డి రంగారెడ్డి జిల్లా ఇన్చార్జి లక్ష్మమ్మ రంగారెడ్డి జిల్లా వైస్ ప్రెసిడెంట్ కమలమ్మ బ్లాక్ అధ్యక్షురాలు పద్మారెడ్డి జనరల్ సెక్రటరీ సుగుణ రెడ్డి బడంగ్పేట్ మున్సిపల్ ప్రెసిడెంట్ అమృత నాయుడు జల్పల్లి మున్సిపల్ ప్రెసిడెంట్ నజీమ్ సుల్తాన్ కందుకూర్ మండల్ ప్రెసిడెంట్ కవిత మీర్పేట్ మున్సిపల్ ప్రెసిడెంట్ పద్మశ్రీ భారతమ్మ ప్రభావతి సరూర్నగర్ ప్రెసిడెంట్ అరుణ మహిళలు తదితరులు ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొన్నారు

# మిర్యాలగూడలో ఇకపై వారంలో రెండు రోజులు ప్రజావాణి



మిర్యాలగూడ జూలై 16:-( వార్త మిర్రర్) మిర్యాలగూడ నియోజకవర్గం, పట్టణ ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రతి బుధవారం, శనివారం ప్రత్యేక ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్టు మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ తెలిపారు. బుధవారం మున్సిపల్ ప్రత్యేక అధికారి ఛాంబర్ లో ప్రత్యేక అధికారి, నల్లగొండ జిల్లా అదనపు కలెక్టర్ మిర్యాలగూడ సబ్ కలెక్టర్ ఎం.నారాయణ్ అమిత్ , డీఎస్పీ కె.రాజశేఖరరాజు, మున్సిపల్ కమిషనర్ జి.శ్రీనివాస్ లతో నిర్వహించిన సమీక్షా సమావేశం అనంతరం ఎమ్మెల్యే బిఎల్ఆర్ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రెవిన్యూ, పోలీసు, మున్సిపల్ అధికారులతో ప్రజా సమస్యల ఫిర్యాదుల కోసం ప్రత్యేక ప్రజావాణి కార్యక్రమం నిర్వహించనున్నట్టు తెలిపారు. ప్రజావాణిలో అన్ని శాఖల అధికారులు అందుబాటులో ఉండి సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తారన్నారు. నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసేందుకు 100 రోజుల ప్రత్యేక కార్యచరణ రూపకల్పన చేసినట్టు తెలిపారు.రానున్న వర్షాకాలాన్ని దృష్టిలో పెట్టుకొని అంటు వ్యాధులు, విష జ్వరాలు సోకకుండా పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి పెడుతున్నామన్నారు. వారానికి 5 వార్డుల చొప్పున మురుగు కాల్వల పూడిక తీత పనులు నిర్వహిస్తామన్నారు.విద్యార్థులు అనారోగ్యం బారిన పడకుండా వసతిగృహాలు, గురుకులాలు, పాఠశాలలు పరిశుభ్రంగా ఉంచేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటామన్నారు. గ్రామాల నుండి పట్టణానికి వచ్చే వారికోసం మౌలిక వసతుల కల్పన చేయనున్నట్టు తెలిపారు.ట్రాఫిక్ నియంత్రణలో భాగంగా రాజీవ్ చౌక్ నుండి ఈదులగూడ వరకు రోడ్డు వెడల్పు కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు తెలిపారు.పట్టణంలోని బై పాస్ రోడ్డుపై నందిపాడు, చింతపల్లి ఫ్లైఓవర్ల నిర్మాణ పనులు కొద్దిరోజులలోనే ప్రారంభం అవుతున్నాయన్నారు. కొన్ని సాంకేతిక సమస్యల వల్ల పనులు ఆలస్యమయ్యాయని తెలిపారు.నియోజకవర్గంలో గంజాయి నివారణ కోసం పోలీసుల ప్రత్యేక చెకింగ్ పరికరాలతో ప్రత్యేక తనిఖీలు నిర్వహించనున్నట్టు తెలిపారు. అర్ధరాత్రి 11 తర్వాత రోడ్లపైకి వచ్చేవారు గుర్తింపు పత్రాలు కలిగి ఉండాలని లేనిచో పోలీస్ వారు తగిన చర్యలు తీసుకుంటారన్నారు.పట్టణంలో శాంతి భద్రత కోసం పలు చోట్ల నూతనంగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని నిర్ణయించామన్నారు.నియోజకవర్గంలో గ్రామీణ ప్రాంతాల్లో భూ వివాదాలలో తల దూర్చుతూ రౌడీయిజం చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు.భూభారతిలో అన్ని భూ సమస్యలు పరిష్కరిస్తామన్నారు.త్వరలో కొత్త రేషన్ కార్డులు పంపిణీ చేస్తామన్నారు. ఇంకా అర్హులను గుర్తించి పంపిణీ చేస్తామన్నారు. రేషన్ కార్డులు పెరిగినందున బియ్యం తీసుకునేందుకు ఇబ్బందులు లేకుండా మరి కొన్ని కొత్త రేషన్ దుకాణాలను ఏర్పాటు చేసేందుకు ప్రయత్నం చేస్తున్నామన్నారు.నియోజకవర్గ అభివృద్ధిలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలన్నారు. సలహాలు సూచనలు ఏమి ఉన్నా తెలపాలన్నారు. నియోజకవర్గ ప్రధాన పట్టణ అభివృద్ధి కోసం మనందరం కలిసి పనిచేయాలని కోరారు. భూ భారతికి మిర్యాలగూడ డివిజన్ లో సుమారు 80,000 దరఖాస్తులు వచ్చాయని, వాటిని క్షుణ్ణంగా పరిశీలన చేసి పరిష్కరిస్తున్నామని సబ్ కలెక్టర్ ఎం.నారాయణ్ అమిత్ అన్నారు. కోదాడ జడ్చర్ల జాతీయ రహదారి విస్తరణలో భాగంగా భూమి కోల్పోయిన, ఇళ్లు పోయిన ఇప్పటివరకు 26 కోట్ల రూపాయలు చెల్లించామన్నారు. ఇసుక సమస్య లేకుండా చేస్తున్నామని ఆయన తెలిపారు. అంటు వ్యాధులు, సీజనల్ వ్యాధులు ప్రబలకుండా పారిశుధ్య పనులపై పూర్తి స్థాయిలో దృష్టి సారించామని మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ తెలిపారు. సమావేశంలో డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వెంకన్న, ఎఇ నవీన్, మేనేజర్, రెవిన్యూ ఆఫీసర్ జి.జ్ఞానేశ్వరి, సానిటరీ ఇన్స్పెక్టర్ వెంకటరమణ, టిపిఎస్ అంజయ్య, టిపిబిఓ సాయితేజ? పర్యావరణ ఇంజనీర్ శ్వేత వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల్లో సృజనాత్మకత పెంపొందించాలి

**ఊర్కొండ పేటలో ఉచిత ట్యూషన్ సెంటర్ లు**

**యుటిఎఫ్ జిల్లా మాజీ అధ్యక్షులు ఏ.పీ మల్లయ్య**





కల్వకుర్తి జూలై 16 వార్త మిర్రర్ ప్రతినిధి:- ప్రభుత్వ పాఠశాలలలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులలో సృజనా త్మకతను పెంపొందించాలని యుటిఎఫ్ మాజీ జిల్లా అధ్యక్షు లు ఏ.పీ మల్లయ్య అన్నారు.ఊర్కొండ పేట గ్రామంలో బుధవారం ప్రధానోపాధ్యాయురాలు హబీబ్ ఉన్నిసా ఆధ్వర్యంలో డివిజన్ బాలోత్సవ కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన విద్యావేత్త ,సీనియర్ రిటైర్డ్ అద్యాపకులు, యుటిఎఫ్ రాష్ట్ర మాజీ గౌరవ అధ్యక్షులు ఏ.పీ మల్లయ్య మాట్లాడుతూ విద్యార్థులను యంత్రాలుగా చూడకుండా ఆటలు పాటల ద్వారా వారిలో మానసిక ఉల్లాసాన్ని ఇనుమడింపజేసి, సృజనాత్మకతను పెంపొందించాల న్నారు. బట్టి పద్ధతికి స్వస్తి పలికి,ఆటల పాటల ద్వారా వారిలో మానసిక ఉల్లాసాన్ని నింపాలన్నారు.విశ్వ మానవ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు మస్తాన్ రావు గొప్ప మానవతావాది అని అన్నారు. ప్రధానోపాధ్యాయురాలు హబీబునిసా మాట్లాడుతూ విద్యార్థుల అభివృద్ధి,జీవన నైపుణ్యాలను పెంపొందించేందుకు కల్వకుర్తి బాలోత్సవ కమిటీ ఎంతో దోహదపడుతుందన్నారు. ఈ పాఠశాలలో జీవశాస్త్ర ఉపాధ్యాయుడిగా పదవి విరమణ పొందిన చెన్నయ్య కల్వకుర్తి బాలోత్సవ కమిటీ చొరవతో ఈ ఊరి విద్యార్థుల పై ప్రేమతో ట్యూషన్ సెంటర్ లను ప్రారంభించడం హర్షించదగిన విషయం అన్నారు. వీటి ద్వారా విద్యార్థులు విద్యా జ్ఞానంతో పాటు దేశభక్తి మానవీయ విలువలు పెంపొందించుకొని శాస్త్రీయ అవగాహనతో మెలగాలని వీటితోపాటు సాంస్కృతిక కార్యక్రమాలు మహనీయుల చరిత్ర ,గాథలు చదవాలని సూచించారు.విద్యార్థులకు ఉచిత ట్యూషన్ సెంటర్ ప్రారంభంజడ్పీ హెచ్ఎస్ ఊర్కొండ పేట ప్రధాన ఉపాధ్యాయురాలు హబీబ్ ఉన్నిసా బేగం అధ్యక్షతన ఉచిత ట్యూషన్ సెంటర్ ను ప్రారంభించారు. విద్యార్థులకు మానసిక సృజనాత్మకతను పెంపొందించడానికి ఇంగ్లీష్ ,తెలుగు, గణితం శాస్త్రాలలో చదవడంతో పాటు అర్థం , పరమార్థం తెలియజేసేలా ఈ ట్యూషన్ సెంటర్ ఉపయోగపడుతుందన్నారు. ప్రస్తుతం సమాజం అనేక రుగ్మతలతో నిండినదని, సెల్ ఫోన్ల వల్ల విద్యార్థులు తమ జీవితాలను కోల్పోతున్నారని వాపోయారు. అనంతరంకల్వకుర్తి బాలోత్సవ కమిటీ కన్వీనర్ చెన్నయ్య మాట్లాడుతూ విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకొని ఇష్టంతో కష్టపడి చదివి ప్రైవేటు విద్యార్థులకు దీటుగా ఎదగాలని తల్లిదండ్రులు కన్న కలలను సహకారం చేయాలనారు, రాష్ట్రంలో మన జిల్లాకు వన్నెస్తారని విద్యార్థులను కోరారు. ట్యూషన్ అధ్యాపకులకు గౌరవితనంగా విశ్వ మానవ సంక్షేమ సంఘం నుండి 2000 రూపాయలు పారితోషికంగా ఇవ్వడం జరుగుతుందన్నారు. ప్రతిరోజు సాయంత్రం 5:30 నుండి 7:30 వరకు ట్యూషన్ సెంటర్ లు నిర్వహించడం జరుగుతుందన్నారు.ఈ సమావేశంలో సి.పాండయ్య, కుమారి, ట్యూషన్ మాస్టర్ లు సమీనా బేగం, సీమా తబస్సు పాల్గొన్నారు.

# ఫీజులతో సంబంధం లేకుండా సర్టిఫికెట్లు ఇవ్వాలి..

**చౌటుప్పల్ లో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలి**

**ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి లావుడియ రాజు**



వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి జులై 16 : విద్యారంగంపై అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేయాలని,పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయాలని స్కాలర్షిప్ లతో సంబంధం లేకుండా సర్టిఫికెట్లు ఇవ్వాలని, చౌటుప్పల్ లో ప్రభుత్వ డిగ్రీ కళాశాల హామీని నెరవేర్చాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి లావుడియ రాజు అన్నారు. బుధవారం రోజున చౌటుప్పల్ పట్టణంలోని నలంద డిగ్రీ కళాశాలలో స్వాగతం సభలు నిర్వహించి, కళాశాల కమిటీ వేయడం జరిగింది, అనంతరం విద్యార్థులతోటి సమస్యలు తెలుసుకుంటూ మాట్లాడుతూ.. రాష్ట్రంలో విద్యారంగ సమస్యలను పరిష్కారానికై విద్యా రంగంపై అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేయాలని ,తెలంగాణ రాష్ట్రంలో గత ఆరేళ్ల నుండి పెండింగ్లో ఉన్న 8150 కోట్ల పైగా స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలని, విద్యార్థులు నుండి పెండింగ్ ఫీజులను బలవంతపు వసూళ్లు చేస్తున్నారు. అయినా ప్రభుత్వం స్పందించడం లేదు. కాంగ్రెస్ గత పాలకుల నిర్లక్ష్యంను విమర్శించి వారు అధికారంలోకి వస్తే ఫీజు రీయంబర్స్ మెంట్స్ పథకం కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకుని వచ్చిందని ఈ పథకాన్ని మరింత పటిష్టమైన పథకంగా రూపొందించి బకాయిలు ఇస్తామని చెప్పిన కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత బకాయిలు విడుదల చేయకుండా నిర్లక్ష్యం చేసింది. ప్రస్తుతం రాష్ట్రంలో బడుగు బలహీన వర్గాలకు చెందిన విద్యార్థులు పై చదువులకు వెళ్ళాలంటే సర్టిఫికేట్స్ కోసం కాలేజీలు చుట్టూ తిరుగుతూ తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కొన్ని కళాశాలలు కూడా ముక్కు పిండి మరి వసూళ్లు చేస్తున్నారు, అదేవిధంగా చౌటుప్పల్లో ప్రభుత్వం కళాశాల ఎన్నికల హామీగానే మిగిలిపోయిందని, ప్రభుత్వ డిగ్రీ కళాశాల లేక ప్రవేట్ వైపు చూస్తున్నారని, చదువుకు దూరమైతున్నారని హైదరాబాద్ అతి దగ్గరలో ఉన్న చౌటుప్పల్ కి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలి, డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయకపోతే స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ముట్టడిస్తామని హెచ్చరించడం జరిగింది ఇంకా ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి తీగుళ్ల శ్రీనివాస్,జిల్లా కమిటీ సభ్యులు శ్రావణ్,మండల ఉపాధ్యక్షులు వరుణ్,,మండల కమిటీ సభ్యులు కిషోర్,సృజన, నూతన కళాశాల కమిటీ అధ్యక్షులుగా కార్యదర్శులుగా మాధురి,సృజన, శ్రీవాణి,కృష్ణనూతన బాయ్స్ కమిటీ అధ్యక్ష కార్యదర్శులు పవన్ అఖిల్ తదితరులు పాల్గొన్నారు...

# కో లివింగ్ హాస్టల్స్ విష సంస్కృతిని వెంటనే రద్దు చేయాలి



కల్వకుర్తి జూలై 16 వార్త మిర్రర్ ప్రతినిధి:- మలిదశ తెలంగాణ ఉద్యమకారులు ఓయూ జేఏసీ నాయకుల ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర డిజిపి (డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్) జితేందర్ ని కలిసి తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యంగా హైదరాబాద్ మహానగరంలో కొ లివింగ్ హాస్టల్స్ (యువతి యువకులు కలిసి ఉండే హాస్టల్స్) మరియుతెలంగాణ రాష్ట్రంలో పెరిగిపోతున్న గన్ కల్చర్ గురించి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఓయూ జేఏసీ చైర్మన్,బిజెపి రాష్ట్ర నాయకులు రాజు నేత మాట్లాడుతూ హైదరాబాదు నగర నడిబొడ్డున మరియు నగర శివారులలో ఇటీవల కాలంలో పాశ్చాత్య విష సంస్కృతి పెరిగిపోతున్న సందర్భంగా ఇంజనీరింగ్ కళాశాలల విద్యార్థులు మరియు ఐటి ఉద్యోగులను లక్ష్యంగా చేసుకొని కో - లివింగ్ హాస్టల్స్ పేరిట విద్యార్థి, యువత జీవితాలు నాశనం చేస్తున్నారని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల నుంచి నిరుపేద మధ్యతరగతి కుటుంబాల పిల్లలను లక్ష్యంగా చేసుకొని హైదరాబాదు మహా నగరానికి ఉన్నత విద్య మరియు ఉపాధి కోసం వస్తున్న వారే లక్ష్యంగా కో లివింగ్ హాస్టల్స్ సంస్కృతి ద్వారా యువతి యువతను ఆఫర్ల పేరిట ఆకర్షించి అనేక రకాలైన మోసాలు చేస్తున్నారని అన్నారు. ఇవే కాకుండా కో- లివింగ్ హాస్టల్స్ లో మాదకద్రవ్యాలు (గంజాయి, డ్రగ్స్) వాడకం పెరిగిపోతుంది, తద్వారా యువతీ యువకుల జీవితాలు నాశనం అవుతున్నాయి. నగర శివారులో ఎటువంటి పరిమిషన్స్ లేకుండా కో లివింగ్ హాస్టల్స్ నడుపుతున్నారు. పుట్టగొడుగుల్లా గల్లీకో హాస్టల్ పేరిట పర్మిషన్ లేకుండా లాభాలే ధ్యేయంగా యదేచ్ఛగా నడిపిస్తున్నారు. కావున పర్మిషన్ లేకుండా నడిపిస్తున్న అక్రమ హాస్టల్స్ మీద తక్షణమే మీరు ప్రత్యేక శ్రద్ధ వహించి వాటి మీద ప్రత్యేక బృందాల చేత తనిఖీలు నిర్వహించి చర్యలు తీసుకోవాలి. మరియు చట్ట వ్యతిరేక కార్యక్రమాలు నిర్వహిస్తున్న యాజమాన్యాల మీద తగు చర్యలతో పాటు కేసులు నమోదు చేయాలి. మరియు ఇటీవల కాలంలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా లైసెన్స్ లేని మరియు ఉన్నటువంటి కొంతమంది వ్యాపారస్తులు అంతర్రాష్ట్ర ముఠా సభ్యులతో కుమ్మక్కై, అక్రమ గన్ కల్చర్ వాడకం ద్వారా రాష్ట్రంలో ప్రజలు భయాందోళనలకు గురవుతున్నారు మరియు విపరీతంగా నేరాలు పెరిగిపోతున్న సందర్భంగా అక్రమ మారణాయుధాల రవాణా మీద దృష్టి పెట్టి చర్యలు తీసుకోవాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో ఉస్మానియా యూనివర్సిటీ మలిదశ తెలంగాణ ఉద్యమకారులు ఎనుగంటి రాజు నేత, చెరుకు మణికంఠ, ఏకుల జగన్, ఇమ్మడి మహేష్, గద్దె మహేష్, సత్తూరి శ్రీశైలం, గోవింద్ సురేష్ తదితరులు హాజరయ్యారు.



## హనుమాన్ దేవాలయానికి సిమెంట్ అందజేసిన ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, ఉప్పల వెంకటేష్

కల్వకుర్తి జూలై 16 వార్త మిర్రర్ ప్రతినిధి:- కల్వకుర్తి మండలంలోని లింగసాని పల్లి గ్రామ హనుమాన్ దేవాలయం పునర్నిర్మాణంలో భాగంగా బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు, మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ గ్రామ పెద్దలు మరియు ఆలయ కమిటీ సభ్యులు ఆలయ నిర్మాణానికి సహకరించమని కోరగా తన వంతుగా సిమెంట్ ని అందజేస్తానని తెలియజేసి, ఆలయ నిర్మాణానికి సిమెంట్ ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో లింగ స్వామి పల్లి గ్రామ పెద్దలు రాములు,కిరణ్,శేఖర్ రెడ్డి పరశురాములు, భీమయ్య, సత్యం, శ్రీను,శంకర్, వెంకట్ రెడ్డి, వెంకటేశ్వరావు,రొడ్డ వెంకటేష్, నాగరాజు పాల్గొన్నారు.

## మధ్యాహ్నం డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించిన ఓ.యూ ట్రాఫిక్ పోలీసులు



సికింద్రాబాద్, వార్తా మిర్రర్ జులై 16: హైదరాబాద్ లో పోలీసులు ఎప్పుడు పడితే అప్పుడు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు నిర్వహిస్తున్నారు. ముఖ్యంగా మధ్యాహ్నం కూడా ఈ తనిఖీలు ఉంటున్నాయి. బుధవారం మధ్నాహ్నం ఓ.యూ ట్రాఫిక్ పోలీసులు మధ్నాహ్నం కూడా డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించారు. కాబట్టి మద్యం సేవించి వాహనాలు నడుపకుండా ఉండటం మంచిది. ట్రాఫిక్ పోలీసులు ఎక్కడైనా, ఎప్పుడైనా డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు చేస్తామని హెచ్చరిస్తున్నారు. ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ సిహెచ్. సుధాకర్ రావు మాట్లాడుతూ బ్రీత్ ఎనలైజర్ పరీక్షలో 30ఎంజి కంటే ఎక్కువ మోతాదులో మద్యం ఉన్నట్లయితే చర్యలు తీసుకుంటామని చెప్పారు. మద్యం సేవించి వాహనాలు నడవడం చట్టరీత్యా నేరం, దీనికి జరిమానా, జైలు శిక్ష కూడా విధించవచ్చున్నారు.. ఇలాంటి చర్యల వల్ల రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశం కూడా ఉందన్నారు. కాబట్టి మద్యం సేవించిన తర్వాత వాహనాలు నడవకుండా ఉండటం మంచిదని సూచించారు. ఈ స్పెషల్ డ్రంక్ అండ్ డ్రైవ్ లో ఇద్దరు కారు డ్రైవర్లు, మరో ఐదు ద్విచక్రవాహన దారులు పట్టుబడ్డారని ఇన్స్ పెక్టర్ పేర్కొన్నారు. ఎస్సై మనోహర్ రెడ్డి, ఏఎస్ఐలు మౌలాలి, వెంకట్ రావు సిబ్బంది పాల్గొన్నారు.



## సీసీ కెమెరాల ఏర్పాటు, గంజాయి పై అవగాహన నిర్వహించిన లాలాగూడ పోలీసులు

సికింద్రాబాద్, వార్తా మిర్రర్ జులై 16 : సీసీ కెమెరాల ఏర్పాటు వాటి ఉపయోగం, గంజాయి పై లాలాగూడ పోలీసులు బుధవారం లాలాపేట్ కమాన్ మార్కెట్ వద్ద ప్రజలకు అవగాహణ కార్యక్రమాన్ని నిర్వహించారు. నేరాలు అరికట్టడానికిని, భద్రతను పెంచడానికి సీసీ కెమెరాలు ఎంతో ఉపయోగపడుతాయని పోలీసులు తెలిపారు. సిసిటివి కెమెరాల ఉపయోగం, 100 డైల్ ఉపయోగాలు, మహిళలపై నేరం, సైబర్ నేరం, గంజాయి గురించి అవగాహన కార్యక్రమం 2.నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు అమర్ సింగ్, యుగేందర్ తో పాటు పోలీస్ సిబ్బంది, బీసీ.. 2 సిబ్బందితో కలిసి ఈ కార్యక్రమం నిర్వహించారు. శాంతి భద్రతలకు ఎవరైనా విఘాతం కల్గిస్తే తమకు సమాచారం ఇవ్వాలని పోలీసులు సూచించారు.



## ఓయూ ఇన్స్పెక్టర్ అప్పలనాయుడును కలిసిన విశ్వనాథ్ రావు

సికింద్రాబాద్, వార్త మిర్రర్ జూలై 16 ... ఇటీవల పదవీ బాధ్యతలు స్వీకరించిన ఉస్మానియా యూనివర్సిటీ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ అప్పుల నాయడు ను బీజేపీ నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సత్కరించారు.బిజెపి నాయకులు వెంకటేష్ గౌడ్, మహేష్, రాముపర్మ, సన్ మాన్ హెూటల్ యజమాని విశ్వనాథ్ రావు తదితరులు పాల్గొన్నారు.



## విజయ డెయిరీ ఐఎన్టీయూసీ బి... 22 జనరల్ బాడీ సమావేశం లో నూతన కమిటీ ఎన్నిక

సికింద్రాబాద్, వార్త మిర్రర్ జులై 16 లాలాపేట్ లోని విజయ డెయిరీ లో ఐఎన్టీయూసీ బి...22 జనరల్ బాడి సమావేశాన్ని లాలాపేట్ విజయ డెయిరీ వద్ద నిర్వహించారు. ప్రస్తుత కార్యనిర్వాహక కమిటీ పదవీకాలం ముగిసిన నేపథ్యంలో నిష్పాక్షికమైన, ప్రజాస్వామ్యబద్ధమైన ఎన్నిక నిర్వహించారు. మెజార్టీ సభ్యుల మద్దతుతో కొత్త కార్యనిర్వాహక కమిటీని ఎన్ను కున్నారు. నుతన అధ్యక్షుడుగా సాల యాదగిరి, కార్యనిర్వాహక అధ్యక్షులుగా పోరిక అశోక్ కుమార్, ప్రధాన కార్యదర్శిగా గోషిక బాల ప్రసాద్, జాయింట్ జనరల్ సెక్రటరీగా కొండూరు శ్రీధర్, అడిషనల్ జాయింట్ సెక్రటరీలుగా విజయలక్ష్మి, ఉమా మాతుది, కోశాధికారిగా సపావత్ మౌనిక పత్తినిఖిల్ కుమార్, మహిళ టీం సభ్యులు గా ఆర్. విజయలక్ష్మి, హారతి, ఉదయశ్రీ, సలహాదారులుగా ఎండీ. మసులుద్దీన్ ఎన్నుకున్నారు.

# కమీషన్లురావనే విద్యార్థుల స్కాలర్షిప్ బకాయిలు చెల్లించని ప్రభుత్వం

**8వేల కోట్ల ఫీజు బకాయిలు వెంటనే విడుదల చేయాలి**

**బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర కన్వీనర్**

**పల్లగొర్ల మోదీరాందేవ్ యాదవ్**



ప్రత్యేక ప్రతినిధి జూలై 16( వార్త మిర్రర్ )భువనగిరి:ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందివిద్యార్థుల ఫీజు రీయంబర్స్మెంట్ చెల్లిస్తే కమీషన్లు రావని.. అదే కాంట్రాక్టర్ల బిల్లులు చెల్లిస్తే 20% నుంచి 30% కమీషన్లు వస్తాయని.. అందుకే 30 లక్షల నిరుపేద విద్యార్థులకు చెల్లించాల్సిన బిల్లులు చెల్లించడం లేదని అన్నారు సామాజికవేత్త బట్టు రామచంద్రయ్య, బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర కన్వీనర్ పల్లగొర్ల మోదీరాందేవ్ యాదవ్ ఆరోపించారు. వారు మాట్లాడుతూ రీయంబర్స్మెంట్ స్కీమ్ను ఎత్తేసేందుకు జరుగుతున్న ప్రయత్నాలను ఎట్టి పరిస్థితుల్లోనూ అంగీకరించమని,ఆర్ కృష్ణన్న అమర నిరాహార దీక్ష చేసి పేద వర్గాల కోసం అప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఒప్పించి స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ పథకాన్ని పెట్టించాడు యధావిధిగా ఈ పథకాన్ని కొనసాగించాలి చాలాకాలంగా పెండింగ్లో ఉన్న రూ.8వేల కోట్ల ఫీజు రీయెంబర్స్మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని కోరుతూ ఒకవైపు ఫీజు బకాయిలు చెల్లించకుండా మరోవైపు ఫీజుల స్కీములను ఎత్తేయడానికి ట్రస్ట్ బ్యాంకును ఏర్పాటు చేసి, దాని ద్వారా ఫీజులు చెల్లిస్తామన్న కొత్త నాటకంకు తెర లేపారని ఆరోపించారు. ఈ ప్రతిపాదన ఎట్టి పరిస్థితు ల్లోనూ అంగీకరించే ప్రసక్తి లేదని స్పష్టం చేశారు. బకాయిలు చెల్లించక బీసీ, ఎస్సీ, ఎస్టీ, ఈబీసీ విద్యార్థులు ఇబ్బందులు పడు తున్నారనిఉన్నత చదువులు మానేసే పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 20 నెలలు గడుసున్నా కనీసం రూ.20 రూపాయలు కూడా విద్యార్థులకు చెల్లించలేదన్నారు. పక్క రాష్ట్రమైన ఏపీలో ఇప్పటికే రెండు దఫా లుగా రూ.1,500 కోట్లు విడుదల చేశారని గుర్తుచేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న బీసీ కాలేజీ హాస్టళ్లలో సీట్లు లభించక విద్యార్థులు రైల్వేస్టేషన్, బస్టాం డ్లలో స్నానాలు చేస్తూ రాత్రివేళ అక్కడే పడుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అందుకే కొత్తగా రాష్ట్రంలో 100 బీసీ కాలేజీ హాస్టళ్లను మంజూరు చేయాలని, ప్రస్తుతం ఉన్న హాస్టల్ లో 20 శాతం సీట్లు పెంచాలని కోరారు. ఈ సమావేశంలో సామాజికవేత ప్రజా సంఘాల ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు బట్టు రామచంద్రయ్య, బైరి దీపక్ గౌడ్, శివ, ఆకుల భువనేశ్వర్, గూడూరు నిఖిల్, మట్ట జస్వంత్, వెంకట్, సాయినాథ్, కౌశిక్, మల్లేష్, గణేష్, కళ్యాణ్, కార్తీక్, శ్రవణ్, శేఖర్, గణేష్, తదితరులు పాల్గొన్నారు

# బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల సమావేశానికి ముఖ్య అతిధిగా హాజరైన సబితా ఇంద్రారెడ్డి



వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి .... జూలై 1 6 ... చేవెళ్ల నియోజకవర్గం శంకర్ పల్లి మండల,మునిసిపల్ బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల సమావేశానికి ముఖ్య అతిధిగా హాజరైన మాజీమంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ మళ్ళీ కేసీఆర్ పాలన రావాలని ప్రజలు కోరుకుంటున్నారు.రాష్ట్ర వ్యాప్తంగా ప్రజల్లో కాంగ్రెస్ పాలన పట్ల తీవ్ర వ్యతిరేకత ఉంది.ఎన్నికలకు పార్టీ శ్రేణులు సిద్ధంగా ఉండాలి త్వరగా పార్టీ కార్యాలయాలన్నీ ప్రారంభించాలి.ప్రతి పక్షంలోనే ఉంటేనే నాయకులుగా ఎదిగే అవకాశం ఉంటుంది. పాలకులు మంచి వారుంటే ప్రకృతి సహకరిస్తుంది గతంలో వైఎస్సార్ ఉన్నప్పుడు, కేసీఆర్ పదేళ్ల పాలనలో వర్షాలు కురిసి చెరువులు మత్తడిలు దుంకి తెలంగాణ నెల సస్యశ్యామలం అయింది.నేడు మళ్ళీ వర్షాలు సమృద్ధిగా కురవడం లేదుప్రతిపక్షాలు చెబితేనే ప్రాజెక్టు ల గేట్లు తెరుస్తున్నారు రైతు భరోసా రెండు సార్లు ఎగ్గొట్టి,ఒక్కసారి వేసి సంబరాలు అంటే గతంలో కేసీఆర్ హయాంలో 11 సార్లు వేసినప్పుడు ఎన్ని సార్లు సంబరాలు చేసుకోవాలి రైతు చనిపోతే 5 లక్షలు భీమా రూపంలో డబ్బులు వచ్చేవి..నేడు అవి కాస్తా ప్రభుత్వం ఆపేసింది మహిళలకు ఇచ్చిన వాగ్దానాలు ఏమయ్యాయి ఎన్నికలు వచ్చాయని రైతు బంధు వేస్తున్నారు మరల సార్వత్రిక ఎన్నికల వరకు రైతు భరోసా వేయరు గతంలో 6 లక్షల 43 వేల రేషన్ కార్డులు ఇచ్చిన ఎప్పుడు ఈ ప్రభుత్వం లాగా హంగామా చేయలేము నేడు ఎన్నికల కోసం రేషన్ కార్డులు అంటూ ప్రచారం చేస్తున్నారు. గతంలో గ్రామాల నుండి నీళ్ల కోసం బోర్లు వేయాలని,ట్రాన్స్ఫార్మర్స్ కావాలని,ఖాళీ బిందెల ప్రదర్శనలు, పరిశ్రమల ప్రతినిధులు ధర్నాలు చేస్తే,కేసీఆర్ హయాంలో మిషన్ భగీరథ ద్వారా నీటి కష్టాలు,కరెంట్ కష్టాలు తీర్చితే నేడు మళ్ళీ ఈ ప్రభుత్వం పాత రోజులు తెచ్చింది మహిళలు ఖాళీ బిందెలతో రోడ్లు ఎక్కుతున్నారు.అధికారులు ప్రజల పక్షంగా పని చేయాలి గతంలో అధికారులు ఎప్పుడు కూడా ప్రస్తుతం లాగా పాలక పక్షం మెప్పు కోసం పని చేయలేదు కళ్యాణ లక్ష్మీ తో పాటు ఇస్తామన్న తులం బంగారం విద్యార్థినీలకు స్కూటీ లు ఇస్తామన్నా హామీని నేరవేర్చలేదు.ఓడి పోతారనే భయంతోనే స్థానిక ఎన్నికలకు ప్రభుత్వం వెనుకంజ వేస్తే కోర్టు ఆదేశాలతో నేడు సిద్ధం అవుతుంది. శంకర్ పల్లి మండలం లో గులాబీ జెండా ఎగురవేయాలి సోషల్ మీడియాలో యాక్టీవ్ గా ఉండి, బీ ఆర్ ఎస్ పార్టీ ప్రతిష్టత కోసం పాటు పడాలి మహిళలకు 2500 రూపాయలు ఎప్పుడు ఇస్తారు వడ్డీ లేని రుణాలు కూడా పూర్తి స్థాయిలో వేయలేద మండల సమన్వయ కమిటీ వేసుకొని,గ్రామ గ్రామన పర్యటించి బీ ఆర్ ఎస్ గెలుపుకు బాటలు వేయాలి.అని అన్నారు

# కోటి మహిళలను కోటీశ్వరులుగా మార్చడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

**మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు ఆత్మస్థైర్యానికి అందమైన ఆరంభం**

**ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్**



దేవరకొండ జూలై 16 వార్త మిర్రర్ దేవరకొండ పట్టణంలోని సాయి శివ గార్డెన్ లో జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ, గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఇందిరా మహిళా శక్తి సంబరాలలో పాల్గొని,మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాల చెక్కులను పంపిణీ చేసిన దేవరకొండ శాసన సభ్యులు నేనావత్ బాలు నాయక్.పెద్ద ఎత్తున తరలివచ్చి స్వాగతం పలికిన ప్రజలందరికీ నా ధన్యవాదాలు.. మహిళల సాధికారత, పేదలకు న్యాయం కోసం మన కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉంది అని అన్నారు.రాజకీయాలకు అతీతంగా ప్రతి అర్హుడికి ఇందిరమ్మ ఇల్లు.ఇంటి నిర్మాణం వేగంగా పూర్తయేలా ప్రతి వారం బిల్లుల చెల్లింపుతో నిధుల మంజూరు చేస్తున్నాము.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి మహిళల కోసం ప్రత్యేకంగా వడ్డీ లేని రుణాలు అందిస్తున్నారు అని అన్నారు. ఇందిరా మహిళా శక్తి సంబరాల్లో భాగంగా ఆడబిడ్డల అభివృద్ధి కోసం తెలంగాణ ప్రగతి కోసం రాష్ట్ర ప్రభుత్వం మహిళలను కోటీశ్వరులను చేసే దిశగా మహిళా సమాఖ్య సంఘాలకు ఆర్థిక సహాయం.వడ్డీ లేని రుణాల చెక్కులు, లోన్ భీమా, ప్రమాద చెక్కులను మహిళలకు పంపిణీ చేశారు.వడ్డీ లేని రుణాల కార్యక్రమాన్ని తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం మరోసారి ప్రవేశపెట్టిందని, మహిళల చేతిలో డబ్బులు ఉండాలని మహిళలను కోటీశ్వరులను చేసే లక్ష్యంతో ఇందిరమ్మ ప్రభుత్వం అనేక కార్యక్రమాలను అమలు చేస్తుందని తెలిపారు.లోన్ భీమా, ప్రమాద బీమా వంటి పథకాలను గతంలో ఏ ప్రభుత్వం కూడా ఆలోచించ లేదని అన్నారు. దేవరకొండలో లోన్ భీమా కింద 37మంది సంఘ సభ్యులకు 34.72 లక్షల రూపాయలు,ప్రమాద భీమా క్రింద 03మంది 30 లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందిస్తున్నామని అన్నారు. దేవరకొండ నియోజకవర్గంలో 4237 మహిళా సంఘాలకు 03 కోట్ల 89 లక్షల రూపాయల వడ్డి లేని రుణాల క్రింద పంపిణీ చేస్తున్నామని అన్నారు. మహిళా సంఘాలకు స్త్రీ నిధి కింద 3577మందికి గాను 56 కోట్ల రూపాయలు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు,మహిళా సంఘాల నాయకురాలు,మహిళా సంఘాల అధికారులు, మాజీ జడ్పీటీసీలు, మాజీ ఎంపీపీలు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, మాజీ కో ఆప్షన్ సభ్యులు, యూత్ కాంగ్రెస్ నాయకులు,మండల పార్టీ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ లకు రెండు ఎంపీపీ జెడ్పీటీసీ స్థానాలు కేటాయించాలి

**నియోజకవర్గం ఎస్సీ నాయకుల అధ్వర్యంలో ఆర్డీఓకు వినతి పత్రం**



దేవరకొండ జూలై 16 వార్త మిర్రర్ స్థానిక సంస్థల ఎన్నికలలో దేవరకొండ నియోజకవర్గంలో రెండు ఎంపీపీ జెడ్పీటీసీ స్థానాలు ఎస్సీలకు కేటాయించాలని దేవరకొండ ఆర్డీఓ రమణా రెడ్డి ఎస్సీ4నాయకులు వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా నాయ కులు మాట్లాడుతూ దేవరకొండ నియోజకవర్గంలో 8 మండలాలు, ఒక మున్సిపాలిటీ ఉన్నది. దేవరకొండ నియోజకవర్గంలో దాదాపు రెండు లక్షల యాబై వేలపై చిలుకు ఓటర్లు ఉన్నారు. అందులో ఎస్సీ ఓటర్లు దాదాపు 50 వేలకు పైగా, ఎస్సీ జనాభా దాదాపు 2 లక్షల మందికి పైగా ఉన్నారు. దేవరకొండ నియోజకవర్గ ఏర్పాటు జరిగిన నాటి నుండి ఇప్పటి వరకు నియో జకవర్గంలో ఎస్సీ సామాజిక వర్గానికి సరైన రాజకీయ అవకాశాలు రావడం లేదు. దాదాపు రెండు దశాబ్దాలుగా కనీసం ఒక్కటైనా ఎంపీపీ, జెడ్పీటీసీ జిల్లా స్థానాలు కేటాయించలేదు. కావున ఇప్పుడు తెలంగాణ రాష్ట్రంలో ఏర్పడిన ప్రజా ప్రభుత్వంలో సామాజిక న్యాయం పాటిస్తూ నియోజకవర్గంలో ఉన్న 8 మండలాలల్లో కనీసం రెండు ఎంపీపీ, జెడ్పీటీసీ స్థానాలు కేటాయించి ఎస్సీ సామాజిక వర్గానికి న్యాయం చేయగలరని కోరుకుంటున్నాము. గతంలో ఉన్న ఉమ్మడి ఐదు మండలాలలో నేటి వరకు రొటేషన్లో భాగంగా దేవరకొండ, పి.ఏ. పల్లి, చందంపేట మండలాలు ఎస్సీలకు రిజర్వ్ కాలేదు.కావున స్వాతంత్ర్యం వచ్చిన నాటినుండి నేటి వరకు బడుగు, బలహీన వర్గాల ప్రజలకు నేటికీ రాజకీయ అవకాశాలు రాలేదు. అందులో ముఖ్యంగా ఎస్సీ సామాజిక వర్గానికి నియోజకవర్గంలో రాజకీయ అవకాశాలు లేవు. అందువల్ల నియోజకవర్గంలో బలమైన సామాజిక వర్గం ఎస్సీకాబట్టి జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో ఎస్సీలక సామాజిక న్యాయం పాటిస్తూ రాజీకయ అవకాశాలల్లో భాగంగా ఎస్సీ సామాజిక వర్గానికి ఎంపీపీ, జెడ్పీటీసీ స్థానాలు కేటాయించాలని విజ్ఞప్తి చేయుచున్నాము. పొట్ట మురళి, అంకూరి నర్సింహా, ఎర్ర కృష్ణ జాంభవ్, అందుగుల సైదులు,తేరా గోవర్ధన్,ఎర్ర బిక్షపతి, నల్ల చెన్నయ్య,చెట్టుపల్లి రాములు,నాగిళ్ళ ఆంజనేయులు, అంకూరి శివ, నవీన్, శంకర్, అంజి,పాల్గొన్నారు.



**శ్రీ లలితా మాత శక్తి పీఠంలో ఘనంగా కనకధారా శ్రీదేవి మంత్ర జపపూజ**

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి జులై 16శ్రీ లలితా మాత శక్తి పీఠంలో సద్గురు శ్రీ రామకృష్ణ గురూజీ ఆధ్వర్యంలో శ్రీ కనకధారా శ్రీదేవి మంత్ర జపపూజ కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది. ఇట్టి కార్యక్రమంలో శ్రీ లలితా మాత సేవకుల కమిటీ సభ్యులు భక్తులు పాల్గొన్నారు. అనంతరం అన్నప్రసాదములు వితరణ చేశారు.



**రామజీపేట ఉన్నత పాఠశాలలో ఘనంగా ఫ్రెషర్స్ డే వేడుకలు**

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి జులై 16జగిత్యాల జిల్లా రాయికల్ మండలం జడ్.పి.హెచ్.ఎస్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రామాజీపేట్ లో ఘనంగా ఫ్రెషర్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు గజ్జెల నరేందర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో విద్య నేర్చుకోవడం ద్వారా విద్యార్థులు ఉన్నత శిఖరాలను చేరుతారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు లోకిని లక్ష్మీకాంతం, రమేష్, విజయ్ కుమార్, కిరణ్, యశోద, వ్యాయామ ఉపాధ్యాయుడు ప్రతాప్ రెడ్డి, అటెండర్ శేఖర్, స్కావెంజర్ నర్సు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



**బిజెపి రాష్ట్ర అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన రామచంద్రరావుని**

## సన్మానం చేసిన రంగారెడ్డి జిల్లా న్యాయవాదులు

ఎల్బీనగర్ 16 జులై :తెలంగాణ రాష్ట్ర బిజెపి అధ్యక్షుడిగా నూతనంగా పదవి బాధ్యతలు స్వీకరించిన రామచంద్రరావును రంగారెడ్డి జిల్లా న్యాయవాదులు తమ కార్యాలయంలో అభినందన సభ నిర్వహించి ఘనంగా శాలువాతో సత్కరించి పూల బోకేను అందజేశారు.బాధ్యతలు స్వీకరించిన సంధర్బంగా రంగా రెడ్డి జిల్లా కోర్టు న్యాయవాదుల సంఘం నిర్వహించిన అభినందన సభ కార్యక్రమంలో జిల్లా న్యాయవాదులు రంగా ప్రవీణ్ కుమార్, గులగారి కృష్ణా, పైల్ల అరవింద రెడ్డి, పిటం ప్రదీప్, సంఘిశెట్టి నరసింహా, వెంకట్ రావ్ తదితరులు పాల్గొన్నారు.



## సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ చేసిన మాజీ మేయర్.చిగిరింత పారిజాత నరసింహారెడ్డి

వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి .... జూలై 1 6 ...మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్ పేట్ మున్సిపల్ కార్పోరేషన్ బాలాపూర్ లో ఈరోజు సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ చేసిన మాజీ మేయర్, మాజీ టీపీసీసీ ప్రధాన కార్యదర్శి చిగిరింత పారిజాత నరసింహారెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ అనారోగ్య సమస్యలతో చికిత్స చేయించుకున్న పేదవారికి ప్రభుత్వం అండగా ఉండాలని తెల్ల రేషన్ కార్డు ఉన్న ప్రతి పేద కుటుంబానికి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా చెక్కులు అందజేయడం జరుగుతుందని అన్నారు. కేశవులు, నూర్ జాన్ బేగం, అంజయ్య, భాస్కరాచార్యులు, కడారి బిక్షపతి కుటుంబాలకు మంజూరు అయిన చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు వంగేటి ప్రభాకర్ రెడ్డి, పెద్దబావి సుదర్శన్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు చిగిరింత దయాసాగర్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ నియోజక వర్గ మాజీ అధ్యక్షుడు బోయపల్లి రాఘవేందర్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు సుభాన్ యాదవ్, బద్దం రాము గౌడ్, జెల్ల రమేశ్ గౌడ్, నీరుడు శ్రీరాములు, ఉమేష్, నయనా చారి, గిరి ముదిరాజ్, మసూద్, ప్రవీణ్, పాల్గొన్నారు.



## మహేశ్వరం మండల్ స్థానిక సంస్థల ఎన్నికల సన్నాహక సమావేశంలో పాల్గొన్న అందెల

వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి .... జూలై 1 6 ...మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల్ బిజెపి అధ్యక్షుడు యదీష్ ఆధ్వర్యంలో స్థానిక సంస్థల ఎన్నికల దృష్ట్యా నిర్వహించినటువంటి సన్నాహక సమావేశానికి ముఖ్య అతిథులుగా నూతనంగా ఎన్నికైనటువంటి రంగారెడ్డి రూరల్ జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల బిజెపి కన్వీనర్ మహేశ్వరం నియోజకవర్గ బిజెపి ఇంచార్జ్ అందెల శ్రీరాములు హాజరై స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలని మండల మాజీ ప్రజా ప్రతినిధులకు, మండల నాయకులకు దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి రూరల్ జిల్లా మాజీ అధ్యక్షులు బొక్క నరసింహారెడ్డి జాతీయ కిసాన్ మోర్చా సభ్యులు పాపయ్య గౌడ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కడారి జంగయ్య యాదవ్, చేవెళ్ల పార్లమెంట్ కో కన్వీనర్ అనంతయ్య గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి మిద్దె సుదర్శన్ రెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ దేవేందర్ రెడ్డి, మాజీ మండల అధ్యక్షులు మాధవచారి, మాజీ ఎంపీపీ కుండే వెంకటేష్, మాజీ ప్రజా ప్రతినిధులు, బిజెపి మరియు బీజేవైఎం నాయకులు పాల్గొన్నారు.



**గుండె సమస్యతో బాధపడుతున్న నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం**

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి జులై 16

జగిత్యాల జిల్లా రాయికల్ మండలంలోని ఇటిక్యాల గ్రామానికి చెందిన సామల్ల లక్ష్మీనారాయణ గుండె సమస్యతో బాధపడుతూ పేదరికంతో ఆసుపత్రి ఖర్చులు భరించలేని స్థితిలో ఉన్న విషయం తెలుసుకున్న యూత్ కాంగ్రెస్ సేవా సమితి సభ్యులు చలించి మానవతా దృక్పథంతో స్పందించి, లక్ష్మీనారాయణ, భార్య భాగ్యలక్ష్మి కుటుంబానికి రూ. 10,000/బి ఆర్థిక సహాయాన్ని ఈరోజు అందించారు. ఈ సందర్భంగా యూత్ కాంగ్రెస్ సేవా సమితి సభ్యులు మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ ముందుకు వచ్చి ఈ నిరుపేద కుటుంబాన్ని ఆదుకోవాలని, దాతలు ఎవరైనా ముందుకు వచ్చి ఆర్థిక సాయం చేయాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఏలేటి జలంధర్ రెడ్డి, అంతడుపుల లక్ష్మణ్, మోత్కూరి హరీష్ గౌడ్, దగడు వేణు, బోడుగం శ్రీనివాస్, గుండా మధు, అనుపురం శ్రీవర్ధన్ గౌడ్, పుల్లూరి రాజుగౌడ్, గోపిడి రాజు, బొడ్డం మహేందర్ కాంగ్రెస్ యూత్ సంఘ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు..